నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 02, ఏప్రిల్ 2026 | 16 పేజీలు





# గ్రామాల్లో ఏక కాలంలో..
# గ్రామ సభలు

- ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు నిర్వహణ
- ముందుగా రాష్ట్ర గీతాలాపన, సీఎం వీడియో సందేశం
- పనులకు సంబంధించి తీర్మానాలు
- గ్రామ సభలకు ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏక కాలంలో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామసభల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఏ విధంగా గ్రామసభలు నిర్వహించాలో షెడ్యూల్ ప్రకటించారు. అన్ని గ్రామాల్లో ఏకకాలంలో నిర్ణయించిన సమయానికి గ్రామసభలను ప్రారంభించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, లబ్ధిదారుల గుర్తింపు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభల్లో చర్చించనున్నారు. తీర్మానాలు కూడా చేస్తారు. సూర్యాపేట జిల్లాలో

2 లో..





2 లో..

# వంతెన కష్టాలు తీరేదెన్నడో?

**గుండాల, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలశాపురం వయా బంజర్ బావి మీదిగా బండకొత్తపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు మధ్యలో గల బిక్కేరు వాగుపై, గుండాల-నూనెగూడెం, సీతారాంపురం క్రాస్ రోడ్-మరిపడిగ గ్రామాల మధ్య వాగులపై వంతెనలు లేకపోవడం వల్ల ప్రజలు ఏటా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సరికి ఈ గ్రామాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. కొద్దిపాటి వర్షానికే వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.ఈ మార్గాలు స్థానికులకు ముఖ్య జీవనాధార మార్గాలు కావడంతో సమస్య తీవ్రత మరింత పెరుగుతోంది.

- ఏటా వరదలతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- శంకుస్థాపనలకే పరిమితమైన వంతెనలు..
- నెరవేరని హామీలపై ప్రజల్లో ఆగ్రహం



### చైర్మన్ ఛాంబర్‌లో
# మద్యం దందా!
## సింగిల్ విండో కార్యాలయం 'బార్'గా మారిందా?



16వ పేజీలో..

# వన మహోత్సవం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2వ పేజీలో..



# గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు

### మొదటి పేజీ తరువాయి..

23 మండలాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలా లు 869 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. సర్పంచుల అధ్యక్షతన ఈ సభలు జరగనున్నాయి. ముందుగా ఐదు నిమిషాలు రాష్ట్ర గీతాలాపన చేయాలి. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీడియో సందేశం వినిపించాలి. వివిధ ప్రభుత్వ శాఖల విజయాలు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల పేర్లు చదవాలి. లబ్ధిదారుల అభిప్రాయాలను కూడా సేకరించాలి. ప్రజా ప్రతినిధులు సందేశం ఇవ్వాలి. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, పింఛన్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి పథకం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ గృహాల పథకం, వడ్డీ లేని రుణాలు, డైట్ చార్జీలు తదితర పథకాల అమలు వాటి పురోగతి గ్రామ సభల్లో ప్రజలకు తెలియ జేయాలి. పథకాల ప్రగతిని తెలియజేస్తూ బ్యానర్లను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా పాఠశాలల్లో సదుపాయాలు, వ్యవసాయం, సౌర విద్యుత్తు, ఆరోగ్యం, రహదారి భద్రత, మహిళా శిశు సంక్షేమం, పోషకాహారం, యువత, క్రీడలు, పర్యావరణం పరిరక్షణపై చర్చించి అవసరమైన తీర్మానాలను చేయాలి. ఈ గ్రామ సభల్లో సర్పంచ్ లతోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటారు. ప్రతి గ్రామ సభలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారు. గ్రామసభల నిర్వహణపై మార్చి 31న జిల్లాల కలెక్టర్లతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూచనలు చేశారు. జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా పథకము అమలు చేస్తున్న విషయాన్ని గ్రామ సభల్లో గుర్తుచేయాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కింద వారంలో మూడు రోజుల పాటు గ్లాస్ పాలు, మూడు రోజులు రాగి జావా ఇవ్వనున్నట్లు తెలపాలన్నారు.

ఇంటర్ కళాశాల విద్యార్థులకు కొత్తగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే విషయాన్ని గ్రామ సభల్లో గుర్తుచేయాలని వారు ఆదేశించారు. గ్రామాలకు ఎన్ని నిధులు విడుదల అయ్యాయి అనే విషయాన్ని కూడా గ్రామ సభల్లో తెలియజేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణము, ఎంతమందికి ప్రయోజనం కలిగింది, గృహాల నిర్మాణం ఏ స్థాయిలో ఉన్నాయి తదితర అంశాలను సైతం గ్రామ సభల్లో చర్చిస్తారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం అన్ టైడ్ గ్రాంట్ల కింద కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 202526 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత కింద నిధులు విడుదల చేస్తున్నట్లు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రానికి రూ. 247.94 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నూతన పాలకవర్గాలు నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

# వంతెన కష్టాలు తీరే దేన్నడో..?

### మొదటి పేజీ తరువాయి..

ముఖ్యంగా రైతులు తమ పంటలను మార్కెట్లకు తరలించలేక ఆర్థికంగా నష్టపోతు న్నారు. పంట కోత సమయంలో వర్షాలు పడితే పరిస్థితి మరింత విషమంగా మారుతోంది. వ్యవసాయ దిగుబడులు సమయానికి విక్రయిం చలేక అప్పులబాధలు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు అందుకోవడం కూడా ఈ గ్రామాల ప్రజలకు పెద్ద సవాలుగా మారింది. గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆస్పత్రులకు చేరుకునే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంద ర్భాల్లో ప్రాణాపాయ పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పాఠశాలలకు వెళ్లేందుకు చిన్నారులు, యువత వాగులను దాటి ప్రాణాలకు తెగించి ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలంలో విద్యార్థుల హాజరు గణనీయంగా తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులు భయంతో పిల్లలను పాఠశాలలకు పంపించలేని పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించి నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు వంతెనల నిర్మాణంపై హామీలు ఇస్తూ శంకుస్థాపనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఆ పనులు కేవలం శిలాఫల కాలకే పరిమి తమైపోయాయి. మంజూరైన నిధులు ఎక్కడికి వెళ్లాయో తెలియక ప్రజల్లో అను మానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది ఇదే సమస్య పునరావృతమవుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైతే ఉద్య మాలకు దిగుతామని హెచ్చరి స్తున్నారు. వెంటనే తాత్కాలికంగా చెక్‌డ్యామ్‌లు, కల్వర్టులు ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలికంగా శాశ్వత వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న వంతెనల నిర్మాణాన్ని వేగవంతం చేస్తారా? లేక ప్రజల కష్టాలు ఇలాగే కొనసాగుతాయా? అన్నదే ప్రస్తుతం స్థానికుల ఎదురు చూపుగా మారింది.

# వన మహోత్సవం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16.72 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. మొక్కల నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు చెప్పారు. డి ఆర్ డి ఏ, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా పంచాయతీ, సాగునీటి, రహదారులు , భవనాలు, మున్సిపాలిటీ తదితర శాఖలు సమన్వయంతో పని చేసి తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. 2026 జూన్ నెలాఖరు లోపు మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి, ముందస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జూలై నెలలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపాలిటీల పరిధిలో పచ్చదనం తక్కువగా ఉన్నందున, అందుబాటులో ఉన్న ప్రదేశాలను గుర్తించి, ఎత్తైన మొక్కలను సంబంధిత సంస్థల ద్వారా సమీకరించి నాటాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించి అటవీశాఖకు వివరాలు అందిస్తే, వారు అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు. జిల్లాలో మొక్కలు నాటే అన్ని ప్రదేశాలను గుర్తించి, వాటి జియోకోఆర్డినేట్లను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ఘనంగా విశేష కళ్యాణం

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 01 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం వారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేష పూజలను, కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ఉదయం పంచామృతాలతో ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలతో, పంచసూక్తలతో, పంచోపనిషత్తులతో, దశశాంతలతో, ఘనంగా అభిషేకము గావించారు



అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సేవలు అధిష్టింప చేశారు అనంతరం స్వామి అమ్మవార్ల కు అనేక పుష్పాలతో తులసి దళాలతో స్వామి అమ్మవార్ల కు నిత్య కళ్యాణం గావిం చారు అనంతరం స్వామివారి అష్టోత్తర శత నామాలతో అష్టోత్తరం గావించారు.

అలాగే అనేక రకాల నైవేద్యాలను ఆరగింపు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ ఏఈఓ రఘు, ఆలయ ప్రధానార్చకులు కాందూరు వెంకటాచార్యులు, సురేంద్ర ఆచార్యులు శ్రీధరాచార్యులు మాధవాచార్యులు నరేష్ కుమార్ ఆచార్యులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# రామవరంలో జిల్లా సీనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలకు రామవరం, సాదన మైదానం , లో జిల్లా సీనియర్ అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహీధర్ తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 11 వ తేది హన్మకొండ, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ ఎంపిక 20 సంవత్సరాల లోపు బాలబాలికలకు, స్త్రీ, పురుషులకు,100,400, 800,1500,5000 మీటర్ల పరుగు పందెం పోటీలు, లాంగ్ జంప్, త్రిపుల్ జంప్, హై జంప్, షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్, త్రో ఉంటాయని .కావున జిల్లా లోని క్రీడాకారులు 4 వ తేది ఉదయం 8 గంటలకు రామవరం, సాధన, గ్రౌండ్ లో అథ్లెటిక్స్ కోచ్ రియాజ్ పాషా 8519842299 కు రిపోర్ట్ చేయాలనీ, వివరాలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డి. మల్లికార్జున్ 9948601361 ను సంప్రదించాలని తెలిపారు.

# మణుగూరు ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

## మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్01:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ ఏడాది 92శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది సంస్థ మణుగూరు ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 114 లక్షల90 వేల టన్నులకు గాను 105 లక్షల 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించినట్లు, ఏరియా నుంచి 109 లక్షల 82 వేల 850 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 170 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 134.71లక్షల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 84శాతం నమోదైనట్లు తెలిపారు. ముఖ్యంగా మణుగూరు ఏరియాలో ఈ ఏడాది ఎక్కువ శాతం వర్షాలు కురవడం, పని చేసే యంత్రాలు పాతవి కావడం, మైన్స్ కు కేసిహెచ్‌కి దూరం పెరగడం వలన బొగ్గు ఉత్పత్తితోపాటు సరఫరా కూడా తగ్గింది అన్నారు. సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించినప్పుడికి బొగ్గు ఉత్పత్తి,ఓబి వెలికితీతలో వెనుకబడ్డామని తెలిపారు.. ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏజిఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఒ జ్యోతిర్మై, డిజిఎం(ఓసీ స్టోర్స్) పి. రామకృష్ణ, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, ఎస్ఈ(ఈఅండ్ ఎం), ఏరియా వర్క్ షాప్ శోభన్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సాయిల సురేష్ పాల్గొన్నారు.

# జైలు ఖైదీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

**ఖమ్మం. వైద్య విభాగం,మార్చి31 (ప్రభాతవార్త)**

వేసవి లో ఎండలకు ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు , జిల్లా ఆస్పత్రుల వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన రామన్నపేట సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఖైదీలకు అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనిక, నర్సింగ్ ఆఫీసర్, ఎం వి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య పర్యవేక్షకుడు మాణిక్యం, ఎ ఎన్ ఎం చిలకమ్మ మరియు జైలు వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది సహకారం అందించారు. ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ రమని అధికారులు తెలిపారు.

## ఎం.జి.యూ హాస్టల్ విద్యార్థులతో వీసీ ముఖాముఖి

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 01



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వసతి గృహాలలో విద్యార్థులతో ఉప కులపతి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో ఉన్న వివిధ సమస్యలు, సౌకర్యాలపై విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ సమస్యలను నేరుగా తెలియజేసే ప్రజాస్వామిక వాతావరణం విశ్వవిద్యాలయంలో ఉందని తెలిపారు. సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే సహేతుకంగా స్పందిస్తున్నామని చెప్పారు. మెస్సుల నిర్వహణ విద్యార్థుల చేతుల్లోనే ఉన్నందున అపోహలు, అనుమానాలకు తావు లేకుండా ఇకపై లైసెన్స్ కలిగిన వ్యాపార సంస్థల నుంచే వస్తువులు కొనుగోలు చేయాలని విద్యార్థులు తీర్మానించారు. ఈ నిర్ణయానికి సంబంధించి విద్యార్థులు అధికారుల సమక్షంలో సంతకాలు చేశారు. వసతి గృహాల నిర్వహణలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, భోజన సదుపాయాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉప కులపతి సూచించారు. విద్యార్థి నిర్వాహకులు క్రమశిక్షణతో, నిజాయితీతో వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించే సంస్థల నుంచే సరుకులు కొనుగోలు చేయాలని, సరైన జీఎస్టీ బిల్లులను మాత్రమే ఆమోదించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేష్, కామర్స్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య రేఖ, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరుమడ్ల అయ్యప్ప స్వామి దేవస్థానానికి విద్యుత్ సౌకర్యం



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ శివారులోని ఫకీర్ గుట్ట వద్ద ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు దేవస్థానానికి అవసరమైన విద్యుత్ స్తంభాలు, నియంత్రికను ఏర్పాటు చేయించి బుధవారం కనెక్షన్ కల్పించారు. ఈసందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ దేవస్థానానికి అవసరమైన విద్యుత్ సౌకర్యాల కల్పనలో ఎమ్మెల్యే సహకారం అభినందనీయం అన్నారు. దీంతో భక్తులకు దేవస్థానంలో మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షాపరులు, భక్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి నున్న కృష్ణమోహనాచార్యులు, పవన్, దినేష్, నాగరాజు, భరత్, శంకర్, మహేష్, లింగస్వామి, శ్రీశైలం, జగదీష్, కొండ మహేష్, సైదులు, రమేష్, సత్యనారాయణ, నగేష్, సాంబయ్య, రామకృష్ణ, శ్రీను, కృష్ణ, శంకర్, నరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోగికార్ రవీందర్ కుటుంబానికి టిపిసిసి నేత దైద రవీందర్ పరామర్శ..

కట్టంగూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త,



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అయిటిపాముల మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగికర్ రవీందర్ జీ ఇటీవల గుండెపోటు తో మరణించగా వారి దశదిన కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావేటీ యాదయ్య, గోగీకర్ పరమేష్, నర్సింహ పాల్గొన్నారు.

## నేడు ఉరుమడ్లకు మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ రాక

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న గ్రామసభ సమావేశానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అనంతరం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్యాల ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి, సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పీఏసీఎస్ సీఈవో నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా రంజిత్ కుమార్

**చిట్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా ఏ రంజిత్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన దండు శ్రీనివాస్ పదవి విరమణ తో రంజిత్ కుమార్ తాత్కాలిక కమిషనర్గా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు ఆయనను సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**చిట్యాల ఏప్రిల్ 1, ప్రభాతవార్త** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కొత్తగా తీసుక వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కొత్త కార్మిక చట్టాలు ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలు లోకి రావడాన్ని నిరసిస్తూ సిఐటియు బ్లాక్ డే ప్రకటించి, చిట్యాల లో నల్ల జెండాలతో, బ్యాడ్జీ లతో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలం రాయడం విడ్డూరంగా ఉందన్నారు. పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు గుడిసె లక్ష్మీ నారాయణ, సిఐటియు నాయకులు పాల లక్ష్మయ్య, జనపాల జ్యోతి, మంకాల బాలమ్మ, సిరిపంగి యాదయ్య, యం డి అఫ్జల్, జడల నర్సింహా, బాకీ అండాలు, ధనలక్ష్మి, యమున, జిట్ట నరేష్, ఏళ్ల మారయ్య, బండారు శంకరయ్య, దూడెల యాదయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామసభ నిర్వహణపై సన్నాహక సమావేశం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 1



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో కూడా గ్రామసభలు చేపట్టవలసిన ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్కెట్పల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించే గ్రామ సభలో చేపట్టవలసిన కార్యక్రమాలపై బుధవారం సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేశారు. నార్కట్పల్లి మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జడ్పీ సీఈవో ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు తగిన సూచనలు అందించారు. అన్ని గ్రామాలలో గ్రామసభ ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేయాలని ప్రజల సమస్యలపై నివేదిక రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన వారిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో కే.ఉమేష్, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీఓ సుధాకర్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నకిరేకల్ మండల మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక



**నకిరేకల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** నకిరేకల్ పురపాలిక కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో ప్రజానాట్యమండలి మండల మహాసభను సంఘం మండల అధ్యక్షుడు చిట్టిపాక విజయేందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ హాజరై మాట్లాడారు. దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచిన ప్రజానాట్యమండలి కళ కల కోసం కాదు, కల ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకాన్ని పోరాట ఆయుధంగా మలుచుకుందని తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న జానపద కళాకారులకు పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం, రైలు పాసులు, ఆరోగ్య కార్డులు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాకారుల గుర్తింపు కార్డులు ప్రభుత్వ ఆన్లైన్ వ్యవస్థలో అందుబాటులోకి రావడం ప్రజానాట్యమండలి పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కోలాటం, డప్పు, యక్షగానం, హరికథ, బుర్రకథ కళాకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రజానాట్యమండలి నకిరేకల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా మేడ అంజమ్మ, ఉపాధ్యక్షుడిగా చెట్టిపల్లి వెంకన్న, మండల కార్యదర్శిగా చిట్టిపాక విజయేందర్, సహాయ కార్యదర్శిగా మొగిలి మాధవి, కమిటీ సభ్యులుగా కోనేటి స్వరాజ్యం, వంటపాక సబిత, గుండ్లపల్లి రాధిక, జిల్లా శాంతి, పల్లె సంధ్య, సీత, పుష్ప, జిల్లా లక్ష్మీ, దామెర సైదులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మాజీ కార్యదర్శి ఆదిమల్ల శీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు వంటెపాక వెంకటేశ్వర్లు, నకిరేకల్ మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మాజీ సర్పంచ్ బండమీది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# రోడ్లపై, ఫుట్పాతులపై వ్యాపారం చేస్తే జరిమానాలు

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**

రోడ్లపై, ఫుట్పాతులపై వస్తువులు ఉంచి వ్యాపారం చేస్తే జరిమానాలు విధిస్తామని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోనీ రోడ్లపై స్థిరంగా ఆక్రమించిన తోపుడుబండ్లపై మరియు షాపు యజమానులు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి పోలీస్ వారి సహకారంతో జరిమానాలను విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు మరియు వ్యాపార కార్యకలాపాలు కొనసాగించరాదన్నారు . తోపుడు బండ్లపై వ్యాపారం చేసేవారు రోడ్లపై మీ యొక్క తోపుడు బండిని స్థిరంగా ఉంచరాదనీ మీయొక్క వ్యాపారం ముగియగానే మీ తోపుడు బండిని మీ ఇంటికి తీసుకెళ్లాలని లేనిచో అక్కడ ఉన్న తోపుడు బండిని సీజ్ చేస్తామన్నారు. రోడ్లపై వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు మరియు సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ



కావున వ్యాపారులు తమ వ్యాపారాన్ని తప్పనిసరిగా తమ షాప్ పరిధిలోనే నిర్వహించుకోవాలన్నారు. సూచనలు పాటించని పక్షంలో, మున్సిపాలిటీ చట్టాల ప్రకారం ప్రత్యేక బృందాలతో ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హాలియా ఎస్సై సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా సింగిల్ విండో కార్యాలయంలో డ్రింక్ పార్టీ



**మోత్కూర్ మార్చి 1 ప్రభాతవార్త**

మోత్కూర్ సింగిల్ విండో కార్యాలయంలో ఏకంగా మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాత్రి మందు పార్టీ నిర్వహించారు. ఏకంగా సింగిల్ విండో చైర్మన్ కుర్చీ పైన కూర్చొని ప్రభుత్వ ఉద్యోగులవని మరిచి అర్ధరాత్రి దాటే వరకు మద్యం సేవించారు. మోత్కూర్ సింగిల్ విండో కార్యాలయం ఉద్యోగులు మరియు అడ్డగూడూర్ సింగిల్ విండో కంప్యూటర్ ఆపరేటర్ శివ తో కలిసి మద్యం తాగడం మోత్కూర్ సంచలన లేపింది. సింగిల్ విండో కార్యాలయంలో మద్యం తాగడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో సహకార సంఘం బ్యాంకు రైతులకే పూర్తి అధికారాలు ఉన్నప్పటికీ రైతుల కాని వారికి రుణాలు ఇచ్చి సహకార సంఘాన్ని దుర్వినియోగం చేశారు. అంతేకాకుండా రోడ్డు మీద ఆవారాగా తిరిగే వ్యక్తులకు చిరు వ్యాపారులమని లోన్లు ఇచ్చి సింగిల్విండో చైర్మన్ కు పబ్బం కట్టే వారికి నేటి వరకు ఎవరి కి కూడా రికవర్ చేయకపోవడం శోచనీయం. గత ప్రభుత్వ హాయంలో నేటి ప్రభుత్వ ఆయాంలో సింగిల్విండోను రైతులను మోసం చేసి రైతుల వాటా దుర్వినియోగం చేసి లెక్కల వరకే చూపించి మోసం చేయడం నేర్చుకున్న సింగిల్ విండో చైర్మన్ లకు మోత్కూర్ సింగిల్ విండో అడ్డాగా మారింది. కేవలం ఆధార్ కార్డును ప్రూఫ్ గా చూపించి బ్యాంకు చైర్మన్ సిబ్బందితో కుమ్మక్కై చిరు వ్యాపారులు లోన్లు తీసుకొని రైతుల సహకార సంఘం బ్యాంకుకు పంగనామాలు పెట్టారు. ఆ సంఘటన మర్చిపోకముందుకే పెట్రోల్ బంకుల పేరా నిధులు దుర్వినియోగం చేసి అవినీతి పాల్పడ్డారు. ఈ విషయాన్ని మర్చిపోకముందే ఏకంగా సింగిల్ విండో కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు మద్యం తాగడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## నూతన కార్యవర్గ బార్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం



**నిడమానూరు ప్రభాతవార్త**

నిడమానూరు మండలంలోని జూనియర్ సివిల్ దాన్ని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మువ్వా అరుణ్ కుమార్ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేశారు కార్యవర్గం . ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మువ్వా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎల్లవేళలా సమన్వయంతో పనిచేస్తానని అన్నారు ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బార్ అసోసియేషన్ కు చేసిన కృషిని న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జ్అదనపు పీవీ చంద్రశేఖర్, నిడమనూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జ స్వప్న మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి, ఉన్నం చిన్న వీరయ్య జి, జనార్దన్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, రఘురాం రావు, నేతి సత్యనారాయణ, ఉన్నాం సత్యనారాయణ, మట్టయ్య, స్వర్ణలత, లలిత, రవికుమార్, బిఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేర్మటి వెంకటరెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**

అనుముల మండలం హాలియా పట్టణం చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేర్మటి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నగేష్, నాజర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నేర్మటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూచికెన్ షాప్ యాజమాన్యం వారు ఎటువంటి నష్టాలు వాటిల్లిన తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పాతనబోయిన సురేష్, సోమిరెడ్డి, కోటేష్, దశరథ, రమేష్, అలీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవి పట్ల మానవత్వం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**

మూగ జీవి పట్ల మానవత్వం చాటిన హాలియా చికెన్ షాప్ అసోసియేషన్ సభ్యులు. బుధ వారం హాలియా పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కోతికి చికెన్ షాప్ అసోసియేషన్ సభ్యులు మానవత్వంతో అంత క్రియలు నిర్వహించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో



కోతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. రోడ్డుపై ఉన్న ఆ మూగ జీవి చూసి చలించిపోయిన సభ్యులు శాస్త్రక్తంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. వారి సేవా దృక్పథానికి స్థానికులు అభినందిస్తున్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ అమలు రద్దు చేయాలి

**పెద్దవూర ఏప్రిల్ 1 ప్రభాత వార్త**

కార్మికులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు ఎస్కే బషీర్ అన్నారు. బుధవారం ఏప్రిల్ 1న నాలుగు లేబర్ కోడ్స్ పార్లమెంటులో అమలు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బ్లాక్ డే గా, మండలంలోని పలు గ్రామాలలో వివిధ రంగాలకు చెందిన సంఘటిత అసంఘటిత కార్మికులు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన కార్యక్రమాని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏప్రిల్ ఒకటి నుండి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రూల్స్ అమల్లోకి తేవడానికి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు దేశంలో 29 కార్మిక చట్టాలను కార్మికులు పోరాడి సాధించ ుకున్నారని, అలాంటి చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వము నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తూ పార్లమెంటులో బిల్లును అమల్లోకి తెస్తున్నందున కార్మిక లోకం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బగ్గు, శంకర్, శ్రీను, భాష, వినోద్ తదితరులు ఉన్నారు.

## వార్డు సభలకు అవగాహన కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నేడు గురువారం వార్డు సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని హాలియా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు సభ కార్యక్రమంలో చర్చించవలసిన అంశాలు మరియు ముఖ్యమంత్రి సందేశం వివిధ ముఖ్యమైన పథకాలు మరియు సాధించిన విజయాలు, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం మరియు ప్రగతి ప్రణాళిక కోసం వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి వార్డులోని సమస్యలను గుర్తించాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి ృ, గృహజ్యోతి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు మొదలైన పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి, 2 వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ నకిరేకంటి, 4 వ కౌన్సిలర్ కడమంచి ప్రమీల,5వ వార్డ్ కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 6 వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, 9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,11 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ బాబు,12 వ కౌన్సిలర్ ఎడవల్లి మేరీ పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

**గుర్రంపోడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

మతిస్థిమితం లేని మహిళ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొంగరాల వెంకటమ్మ (49) అనే మహిళ కొంతకాలం క్రితం చిన్న కుమారుడు శ్రీధర్ మృతిచెందగా అప్పటినుండి మానసిక స్థితి సరిగా లేక గ్రామంలో తిరుగుతుండేది. మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించి గ్రామంలోని ఖాళీ స్థలంలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి పెద్ద కుమారుడు బొంగరాల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### వృద్ధ తల్లిదండ్రుల ఆలన పాలన చూడడం వారి బిడ్డల బాధ్యత ....ఆర్డీవో వందనపు శ్రీదేవి

**చండూరు,ఏప్రిల్,ప్రభాతవార్త:** ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీఫౌండేషన్ ఆశయమని ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు అన్నారు.ప్రతినెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపాలిటీ చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి 1న ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం గాంధీజీ విద్యాసంస్థల యందు 28వ నెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చండూరు ఆర్డీవో వందలపు శ్రీదేవి హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలనే ఒక స్పష్టతతో 30మంది సరియైన పేదలను ఎంపికచేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు.సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని,దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని,ఏదో ఒక నెల కాకుండా 28 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30మందికి నిత్యవసర సరుకులు పంచడం ఆదర్శనీయమని



కొనియాడారు.పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు,కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉన్నారని,వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యతని గుర్తు చేశారు.చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని ఏ విధంగా చూశారో, మన తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక మనం అదేవిధంగా చూడాలని తెలిపారు.గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ 28నెలలుగా 9లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు,ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను,చనిపోయిన పేదకుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు.త్వరలోనే వాటర్ ట్యాంక్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ భార్గవ్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్యా,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,బోడ సాయి,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలి

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్షీ ్మనారాయణ




**నాంపల్లి,ఏప్రిల్,ప్రభాతవార్త:** మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రభుత్వంపై కార్మికవర్గం సమస్యల పోరాటాలు చేస్తుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్షీ ్మనారాయణ హెచ్చరించారు. బుధవారం సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపు మేరకు లేబర్‌కోడ్స్ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త పిలుపులోభాగంగా నాంపల్లి మండల కేంద్రంలో నల్ల బ్యానర్‌తో నిరసన వ్యక్తం చేశారు.కార్మికవర్గం పోరాడి సాధించుకున్న44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకమైన యజమానులకు,కార్పోరేట్‌కు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికవర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చడానికి,పెట్టుబడుదారులకు మరింత లాభాలు చేకూరడానికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు.కార్మిక హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు దేశవ్యాప్తంగా కార్మికవంంను ఏకం చేసి పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ,ప్రజల ప్రయోజనాలను కార్పోరేట్లకు తాకట్టు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ రద్దుచేసి విబిజి రాంజీ స్కీమ్‌గా మార్చడాన్ని దేశంలోని వ్యవసాయ కార్మికులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని అన్నారు.రైతాంగంకు రైతు ఉద్యమ సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు.నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు పేదలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్యా, మరియమ్మ, లలిత, నీలిమ, రాములమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ, సులోచన, నాగమ్మ,వెంకటయ్యా, రవితేజ, పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మొద్దు

### ఎస్‌పిఆర్ పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్

### తప్పుదోవ పట్టించే పాఠశాలలపట్ల జాగ్రత్త వహించాలి

**కొండమల్లేపల్లి,ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రముఖ విద్యా సంస్థ సర్వేపల్లి రాధాకృష్ణ (ఎస్పిఆర్) పాఠశాలపై సోషల్ మీడియాలో ఓ ప్రైవేట్ పాఠశాల చేస్తున్న అసత్య ప్రచారాలను తల్లి దండ్రులను నమ్మవద్దని ఆ పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కొండమల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా నల్లగొండ పట్టణంలో ఎస్పీఆర్ పాఠశాల అత్యున్నత ప్రమాణాలతో నడుస్తోందని విద్యార్థుల



ఉజ్వల భవిష్యత్తుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తమకు కేవలం మూడు శాఖలు మాత్రమే ఉన్నాయని,ఈ విద్యా సంవత్సరం 2026-27 నుండి కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఎస్‌పిఆర్ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.గత సంవత్సరంలో ఓ ప్రైవేట్ పాఠశాల తమ ఎస్‌పిఆర్ పేరును అక్రమంగా వాడుకొని తల్లి దండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు చేయించుకున్నారని ఆరోపించారు. తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని అన్నారు.అసత్య ప్రచారాలు చేసే విద్యాసంస్థలను నమ్మి తల్లిదండ్రులు మోసపోవద్దని, తమ పిల్లల బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా వరప్రసాద్ కోరారు.అడ్మిషన్లు తీసుకునే ముందు పాఠశాల గుర్తింపు, యాజమాన్యం వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వెంకన్న, బైరెడ్డి రమేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు,పాఠశాల అభివృద్ధికి పద్మా విశేష సేవలు

**చింతపల్లి,ఎప్రిల్,ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగుకీ పదవీ విరమణ తప్పనిసరి అని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షులు వాసుదేవరెడ్డి అన్నారు.ఘడియ గౌరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి పద్మా సత్యనారాయణ పదవీ విరమణ వీడ్కోలు సమావేశం బుధవారం పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రెడ్డి,హాజరై మాట్లాడుతూ కర్నాటి పద్మమ్మ 40సంవత్సరాలు విద్యారంగానికి సేవలు అందించారని తెలిపారు.వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు.ఆమె బోధనలో నైపుణ్యం,క్రమశిక్షణ, విద్యార్థులపట్ల చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. పాఠశాలలో విద్యా ప్రయాణాలను పెంచడంలో ఆమె చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి బసవరాజు శ్రీనివాస్, యుటిఎఫ్ అధ్యక్షుడు నారాయణ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు,పద్మాచారి,అనంతరెడ్డి జిహెచ్‌ఎం రామావత్ లక్షి ్మ, కృష్ణవేణి, రాష్ట్ర అకాడమిక్ చైర్మన్ మారెడ్డి నారాయణరెడ్డి, పిఆర్టియు నాయకులు బెక్కం యాదయ్య,మాధవరెడ్డి,పిల్లుట్ల చంద్రశేఖర్, రమాదేవి, సుజాత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# బైక్ రిపేరింగ్ షాప్‌లో అల్యూమినియం చోరీకి పాల్పడిన నిందితులు అరెస్ట్

### ...వివరాలు వెల్లడించిన సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి,ఏప్రిల్,ప్రభాతవార్త:** వినాయక బైక్ రిపేరింగ్ షాప్ నుండి అల్యూమినియం వస్తువులను దొంగతనం చేసిన నిందితులను బుధవారం పట్టుకున్నట్టు సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. కొండమల్లేపల్లిలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఎస్సై తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా ఇద్దరు మహిళలు తెల్లని బసాల్లో కొన్ని వస్తువులను తీసుకొని వెళుతూ పోలీసులను చూసి పారిపోతుండగా, అనుమానం వచ్చి వారిని పట్టుకుని తనిఖీ చేయగా,వారి వద్ద పాత అల్యూమినియం వస్తువులు ఉన్నాయని తెలిపారు.వారిని విచారించగా జంగాల కాలనీ కొండమల్లేపల్లికి చెందిన పర్వతం కోటమ్మ, దుద్దురికి వీరమ్మలుగా తెలిపారని,వీరు కొండమల్లేపల్లి గ్రామంలో చెత్త ఏరుకుంటూ జీవిస్తూ,ఈ క్రమంలో మార్చి 30వ తేదీ అర్ధరాత్రి వినాయక బైక్ రిపేరింగ్ షాప్‌నుండి అల్యూమినియం వస్తువులను దొంగతనం చేసి,వాటిని అమ్మడానికి తీసుకెళ్తున్నట్టు తెలిపారన్నారు.ఇరువురి మహిళలు నేరం అంగీకరించడంతో వారిని జ్యూడిషియల్ రిమాండుకు పంపించినట్టు పేర్కొన్నారు.

# చికెన్ షాప్ నిర్వాహకుల షాపులు బంద్

**కొండమల్లేపల్లి,ఏప్రిల్1,ప్రభాతవార్త:**




కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా చికెన్ షాపులు అన్ని మూతపడ్డాయి. డీలర్లకు ఇవ్వాల్సిన పర్సంటేజ్‌ను తగ్గించడంతో తెలంగాణ చికెన్ సెంటర్ల అసోసియేషన్ బంద్ పిలుపు మేరకు కొండమల్లేపల్లి చికెన్ షాప్ ఓనర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ పిలునిచ్చింది.ఈ మేరకు చికెన్ షాపులు స్వచ్ఛందగా బంద్ పాటించాయి.గతంలో ఉన్నట్లుగానే చికెన్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కొనసాగించాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.మార్జిన్ తగ్గించటంతో తమకు గిట్టుబాటు కావటంలేదని చికెన్ షాపుల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోళ్లను తీసుకురావడానికి ట్రావెలింగ్ ఖర్చు, షాపు రెంట్లు,వర్కర్ల జీతాలు పోను తమకు కనీస లాభం కూడా మిగలటంలేదని వాపోతున్నారు.పౌల్ట్రీ యజమానులు,ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతూ తక్కువ రేటుకే కోళ్లను పెంచుతున్నారని తెలిపారు.కానీ షాపులకు వేసే కోళ్లపై మార్జిన్ తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో లాగానే చికెన్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని చికెన్ షాపుల యజమానులు వేడుకుంటున్నారు.చికెన్ ధరలు తగ్గించని పక్షంలో ప్రజలపై భారంపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలపై చికెన్ భారం పడకుండా ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బొడ్డు జంగయ్య,ఎండి ఉస్మాన్, వెంకటేష్, బండి నరేష్,చాంద్ పాషా,కృష్ణ, శంకర్,శ్రీనివాస్,రమావత్ రమేష్‌లతో పాటు చికెన్ సెంటర్ల నిర్వాహకులు,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై కలెక్టర్ చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన





**శాలిగౌరారం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ బుధవారం శాలిగౌరారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని వల్లాల, అడ్లూరు గ్రామాల్లో పలు ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి పనులను తనిఖీ చేసి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కూలీలకు నీడ, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు తప్పని సరిగా కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. వనమహోత్సవం సందర్భంగా వర్షాకాలానికి ముందే మొక్కలు నాటే స్థలాలను గుర్తించి, నర్సరీలలో పెంచుతున్న మొక్కల వివరాలను గ్రామసభల ద్వారా ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. ముందుగా వల్లాల గ్రామంలోని వన నర్సరీని తనిఖీ చేసి, మొక్కల రకాలు, లక్ష్యాలు, జియోట్యాగింగ్ తదితర అంశాలపై ఏపీఎం శంకరయ్య, ఏపీఓ జంగమ్మ, వన సేవకుడు తంబయ్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి కేటాయించిన 13,800 మొక్కలను నాటేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి గ్రామస్తుల ఉదయం నడకకు అనుకూలంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫిష్ పాండ్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పనిదినాలు పెరిగేలా పనులు చేపట్టాలని, ఉదయం వేళల్లో పనులు చేయాలని సూచించారు. పనుల మస్టర్ రోల్స్, రిజిస్టర్లను కూడా పరిశీలించారు. గ్రామంలో కట్టంగూరు సుధారాణి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, గురువారం నిర్వహించే గ్రామసభ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గ్రామ సమస్యలను గ్రామసభలో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం తెలంగాణ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి తాగునీటి ఆర్వో ప్లాంట్ మరమ్మతులు చేయాలని, డ్యూయల్ డెస్కులు అమర్చాలని, కట్టెల వంటను నిలిపివేసి గ్యాస్ వినియోగించాలని ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపికైన ఈపాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. అడ్లూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కొత్త అంగన్వాడి భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామ సమాఖ్య భవనాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను పరిశీలించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని, గ్రామ మహిళా సమాఖ్య భవనానికి ఎస్ బీఎంలో టాయిలెట్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డీఆర్డీవో పీడీ శేకర్ రెడ్డి, ఎంపీడీవో జ్యోతి లక్ష్మి, తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంఈవో సైదులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ఉన్నారు.

## సీపీఎం పోరుబాట.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీను, నెలికంటి నరసింహ సర్వే నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులను, సిబ్బందిని కలిసి సమస్యలు, అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రాన్ని సమీప గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం వినియోగిస్తున్నారని, ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మన్‌ను నియమించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర సమయంలో సరైన వైద్యం అందక ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు తరలించే సమయంలో మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆరోగ్య కేంద్రం జాతీయ రహదారికి పక్కనే ఉండటంతో కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందేలా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పంది నరేష్, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, ఆరూరి శంభయ్య, దేశబోయిన నరసింహ, సిహెచ్ లింగయ్య, సుర్కంటి పాపిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు 108 ఈఎంటీ దినోత్సవం

### ప్రాణదాతల సేవలకు వందనం

**కట్టంగూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త,** ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి చేర్చి పునర్జన్మ నిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను గుర్తించేందుకు ఏప్రిల్ 2న ఖిఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) దినోత్సవంఖి నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 108 అంబులెన్స్ కేంద్రాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జివికె ఈఎమ్ఆర్ఐ 108 సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు సిబ్బందిని ఉత్సాహపరుస్తున్నారు. ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్.కె. సలీం, డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవ వేదన వంటి అత్యవసర సమయాల్లో ఈఎంటీలు మరియు పైలట్లు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. క్షేత్రస్థాయిలో అలుపెరుగని పోరాటం నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ముఖ్యంగా: ఈఎంటీలు: బి. శ్రీనివాస్, సిద్ధు గణేష్, పైలట్లు: జి. మహేష్, బి. శేఖర్ వీరు తమ విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ, 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న వీరి సేవలు వెలకట్టలేనివి. ఈ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ అంబులెన్స్ కేంద్రాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ఈఎంటీలకు, పైలట్లకు సన్మాన కార్యక్రమాలు. అత్యవసర వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన సదస్సులు. సిబ్బందికి మనోస్థైర్యాన్ని నింపేలా మోటివేషన్ సెషన్లు నిర్వహించనున్నారు. "ప్రాణ రక్షణే పరమావధిగా పనిచేస్తున్న 108 సిబ్బంది సమాజానికి నిజమైన హీరోలు" అని జిల్లా యంత్రాంగం పేర్కొంది.








## కార్మికులను నష్టపరిచే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** కార్మికులను నష్టపరిచేలా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా విభజించడం చాలా దురదృష్టకరమన్నారు. కొత్త లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు తీవ్ర నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లు తక్షణమే ఉప సంహరించుకోవాలని, పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇతర కార్మిక సంఘాలతో కలిసి రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహా, మండల నాయకులు పామనగుళ్ళ దశరథ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నక్క యాదయ్య, జోగు సురేష్, పందుల శ్రీను, నల్లబెల్లి నరేష్, జోగు నర్సింహా, రమేష్, దొడ్డి సైదులు, లక్ష్మయ్య, కట్ట ఊశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థులపై అన్యాయం ఆపాలి

### – లేకపోతే ఉద్యమం తప్పదు: కత్తుల కాన్షిరామ్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 1** ఎస్సీ వర్గాలకు చెందిన విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలకు ప్రభుత్వం వెంటనే ముగింపు పలకాలని బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తుల కాన్షిరామ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే కుల ధృవీకరణ సర్టిఫికేట్ ఉన్న ఎస్సీ విద్యార్థులను" ఎస్ సి డిక్లరేషన్" పేరుతో మళ్లీ మళ్లీ ఇబ్బందులకు గురి చేయడం పూర్తిగా అన్యాయమని ఆయన మండిపడ్డారు. పేద విద్యార్థులు తమ విద్య కోసం ప్రభుత్వ పథకాలపై ఆధార పడుతున్న ఈ సమయంలో అదనపు డిక్లరేషన్‌లు అడగడం వారిని అవమానించే చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానం ఎస్సీ వర్గాల హక్కులను కాలరాసే ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ పలు కీలక డిమాండ్లు వెల్లడించింది. ఎస్సీ డిక్లరేషన్ పేరుతో జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని, ఇప్పటికే కుల ధృవీకరణ ఉన్న విద్యార్థులకు మళ్లీ డిక్లరేషన్ అడగకూడదని కోరింది. అలాగే ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అణగారిన వర్గాల హక్కులను ప్రభుత్వం కాపాడాలని కోరుతూ, తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఫైళ్లు ఈఆఫీస్ ద్వారానే

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో డిజిటల్ విధానానికి పెద్దపీట వేస్తూ, ఇకపై అన్ని శాఖల ఫైళ్లను ఈఆఫీస్ ద్వారానే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, పర్యవేక్షణ మరింత మెరుగుపడుతాయని తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఈఆఫీస్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రతి శాఖలో ప్రతి ఫైల్‌ను ఆన్లైన్‌లోనే ప్రాసెస్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి నుంచి సాధారణ పరిపాలన వరకు అన్ని విభాగాల్లో ఫైళ్ల పరిష్కారం ఇకపై ఈఆఫీస్ ద్వారానే జరుగుతుందని తెలిపారు.ఈ విధానం అమలులోకి వస్తే ఫైళ్ల కదలిక వేగవంతమవడంతో పాటు అధికారులకు పనితీరు సులభతరం అవుతుందని, ప్రతి దశలో పర్యవేక్షణ ఉండడంతో పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు సాధారణ పరిపాలన, రెవెన్యూ, లా అండ్ ఆర్డర్, భూ సేకరణ, ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, సంక్షేమ పథకాలు!!అన్నీ ఈఆఫీస్ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు వివరించారు.ప్రతి అధికారికి వారి పేరుతో ప్రత్యేక మెయిల్ ఐడీలు రూపొందించినట్లు, అధికారిక విధులన్నీ వాటి ద్వారానే నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అధికారులకు ఇప్పటికే టోకెన్లు జారీ చేసినట్లు, ఇకపై ఈసైన్ ద్వారా ఫైళ్ల ఆమోదం జరగనుందని చెప్పారు.అదేవిధంగా భూభారతి, ప్రజా పాలన వంటి దరఖాస్తుల పరిష్కారం కూడా పూర్తిగా ఆన్లైన్‌లోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శాఖల వారీగా ఫైళ్లు విభాగాధిపతుల నుంచి నేరుగా కలెక్టర్‌కు చేరి, వేగంగా నిర్ణయాలు తీసుకునే విధంగా వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు.సమావేశం అనంతరం ఈఆఫీస్ నిర్వహణపై ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ జయమ్మతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పడి పూజ

**మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
మోత్కూర్ మండలంలోని ముషిపట్ల గ్రామంలోని బుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపైన ఉన్న హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం భక్తులు అత్యంత శ్రద్ధలతో పడిపోజను నిర్వహించారు. అయ్యస్వామి జన్మ దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యప్పస్వామి పడి పూజను నిర్వహించారు. ముందుగా గణపతి హోమం జరిపి, గణపతి,సుబ్రమణ్య స్వామి, అయ్యప్పస్వాములకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి కి పంచామృతాల తో పాటు గంధం, విభూతి, పసుపు,కుంకుమ, పూలు,పండ్లతో అభిషేకాలు జరిపి పూలు పండ్లు దీపాలతో అలంకరించిన పడి 18 మెట్ల పై కర్పూరం వెలిగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్న ప్రసాదం అందించారు.పూజా కార్యక్రమాలను పురోహితులు మోత్కూర్ ప్రదీప్ శర్మ, మోత్కూర్ సందీప్ శర్మ, హర్షవర్ధన్ శర్మ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫైళ్ల నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ అంజయ్య, బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ మడిగే శేఖర్, అయ్యప్ప స్వామి భక్తులు మజ్జిగ మధుసూదన్ రెడ్డి, బాహుపెల్లి విజయ్



కుమార్, తండ సత్తయ్య, సుడగాని పాండు,పట్టురి శివ,బీసు రాంబాబు, బండారు రాజేంద్రప్రసాద్, ఆరాని శేఖర్, బండ నర్సిరెడ్డి, బద్దీశెట్టి సంతోష్, శేఖర్,బాసోజు లక్షణాచారి,చెన్నూరు శ్రీపతి, జిల్లా కంకరత్నం,పొలాసు సాయి కిరణ్,సోమన్న, మజ్జిగ హర్షవర్ధన్ రెడ్డి,బండి నర్సింహ, తాంద్ర నారాయణ స్వామి, కరుణాకర్ ,రాధారపు మల్లేష్,మేరుగు రాజశేఖర్, తాడూరు నరేందర్ రెడ్డి నర్సింహ,శ్రీను, కృష్ణారెడ్డి, వీరస్వామి, రాంరెడ్డి, దశరథ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16.72 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. మొక్కల నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు చెప్పారు. డి ఆర్ డి ఏ, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా పంచాయతీ, సాగునీటి, రహదారులు , భవనాలు, మున్సిపాలిటీ తదితర శాఖలు సమన్వయంతో పని చేసి తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు.2026 జూన్ నెలాఖరు లోపు మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి, ముందస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జూలై నెలలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ముఖ్యంగా మున్సిపాలిటీల పరిధిలో పచ్చదనం తక్కువగా ఉన్నందున, అందుబాటులో ఉన్న ప్రదేశాలను గుర్తించి, ఎత్తైన మొక్కలను సంబంధిత సంస్థల ద్వారా



సమీకరించి నాటాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించి అటవీశాఖకు వివరాలు అందిస్తే, వారు అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.జిల్లాలో మొక్కలు నాటే అన్ని ప్రదేశాలను గుర్తించి, వాటి జియోకోఆర్డినేట్లను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి విద్యాలయం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 1 ప్రభాతవార్త.**
ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సరస్వతీ విద్యాలయం పాఠశాలలో బుధవారం నాడు దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయు నిగా, వివిధ పాత్రలతో పోషించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ బిసి ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారుల యొక్క ప్రతిభను వారి వేషాధారం చూసి ఆమె కొనియాడారు విద్య గొప్పతనాన్ని విశిష్టతను క్రమశిక్షణతో ఉండాలని తల్లిదండ్రులు గౌరవించాలని ఆ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపూర్ అరుణ పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య పాఠశాల కమిటీ చైర్మన్ బూడిద శేకర్ గౌడ్, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, సుధాకర్ ,యాసిన్ ,లలిత, సంతోష మహేశ్వరి సంధ్య మాధవి, కృష్ణవేణి, గంగ, లక్ష్మి ్మ, రేణుక లావణ్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రిన్సిపల్ వైఖరిలో మార్పు రాదా

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1. ప్రభాతవార్త:.**
పలు ఆరోపణలతో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వైఖరి మారదా అంటూ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు తిరుమలగిరి అశోక్ అన్నారు. శ్రీనివాస్ నగర్ దామరచర్ల బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థినిలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని అందులో భాగంగానే భోజనం అడిగిన వారిని విచక్షణ రహితంగా తిట్టి మోకాళ్లపై కూర్చోబెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ప్రిన్సిపల్ వైఖరి పై గతంలో పలుమార్లు స్థానిక ప్రాంతీయ సమన్వయకర్తను సంప్రదించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. విద్యార్థులపై అనుచితంగా ప్రవర్తించిన ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆమెపై శాఖ పరంగా చర్యలు తీసుకోకుంటే ఉపేక్షి ంచేది లేదన్నారు..సురేష్, ఎస్సీ,బీసీ, ఎస్టీ సంఘం జిల్లా నాయకులు పట్టేటి రమేష్, గంగాధర్, ఉపేందర్, రామరాజు తదితరులున్నారు

# భువనగిరి వార్త

## అధికారులు వీధి కుక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 01 ప్రభాతవార్త**



వీధి కుక్కల పట్ల మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని స్థానికల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. బుధవారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామ పరిధిలోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిధిలో ని ఐదు పురపాలక సంఘాలైన మోత్కూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి లకు సంబంధించిన అధికారులు పట్టణ పరిధిలోని వీధి కుక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అన్నింటికీ ఇక్కడే స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ చేయుటకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కొండల రావు ,సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరిలో వుషుకుంగ్ఫు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 01 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణంలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో వుషు కుంగ్ఫు కోచ్ ఠాకూర్ నితీష్ సింగ్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తంగాలపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కోచ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు విడివిడిగా వుషు, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, సెల్ఫ్ డిఫెన్స్, వెపన్ ట్రెనింగ్ తదితర శిక్షణలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,నాగరాజు,ఉమ్మడి నల్గొండ జిల్లా వుషు చైర్మన్ సయ్యద్ యాకుబ్ మాస్టర్, సెక్రటరీ కోటేశ్వర్, జిల్లా అధ్యక్షులు బొగ వెంకటేశం, జిల్లా సెక్రటరీ రాజు, అల్లే నరేష్, అంగడి నాగరాజు, మాస్టర్లు: లింగం, నవీన్, పురుషోత్తం, చందు, సింధు, నాగేశ్వరి, నరసింహ, మోయిన్, సిద్ధార్థ మిత్రబృందం పాల్గొన్నారు

## నేడు మున్సిపాలిటీ వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 01 ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా నేడు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నేడు పట్టణ పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని వార్డు కౌన్సిలర్లకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ వై కొండలరావు, కౌన్సిలర్లు,సహాయక ఇంజనీర్లు, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమగ్రాభిద్దే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ ప్రభాతవార్త:.**

గ్రామ సత్వర, సమగ్రాభివృద్దే ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో రూ 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తూ గ్రామాలలో మౌలిక వసతులు డ్రైనేజీలు, విద్యుత్తు,తాగునీరు కల్పనతో పాటు నూతన గ్రామ పంచాయతీలకు శాశ్వత గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తుందన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ



రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్ రెడ్డి, కంచగంట్ల లింగయ్య యాదవ్, ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ శాగం కరుణాకర్ రెడ్డి, నాయకులు మచ్చ వెంకన్న, బలరాం నాయక్, పంచాయతీ కార్యదర్శి మాధవ రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ముత్యాల తలంబ్రాలతో కళ్యాణమహోత్సవం

శ్రీ మహాలక్ష్మి ౖ యాగంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి మైదానంలో 6 రోజుల నుంచి జరుగుతున్న శ్రీ మహాలక్ష్మి ౖ యాగముబుధవారంతో ముగిసింది. శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉదయం 6:30 గంటలకు శరణ్యగతి గద్య అనుసంధానం, ఉదయం 9:30 గంటలకు శ్రీ లక్ష్మీ ౖ నారాయణఇష్టి యజ్ఞము, సాయంత్రం 6:30 గంటలకు అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ అనంతరం పుష్పయాగము అనంతరం బుత్విక్ సన్మానం జరిగింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల



లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ లు యాగానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి ౖ మహోత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, కార్యదర్శి2, పోలిశెట్టి ధనుంజయ, రేపాల పురుషోత్తం రెడ్డి,చీదళ్ళ శ్రీనివాస్ (ఆయిల్) గుంటూరు చంద్రశేఖర్, గుండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వసుంధర ఆలయ సేవా సంఘం సేవకులు పలు సేవలు చేశారు

## రోడ్డు వెడల్పుకు ప్రజలు సహకరించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కోరారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందు కోసం వివిధ సంక్షేమ పథకాల ద్వారా నిధులు మంజూరు చేసిందని, ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరి సహకారం కోరుతున్నట్లు పేర్కొన్నారు. అమృత్ పథకంలో భాగంగా సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, సెంట్రల్ లైటింగ్, పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధికి ఆటంకం కలిగించేలా ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించరాదన్నారు. ఈదులగూడ నుంచి హనుమాన్ పేట వరకు ఫుట్ పాత్ ల వెంట ఎలాంటి వ్యాపారాలు నిర్వహించడం గాని వాహనాలు నిలిపి ఉంచడం చేయవద్దని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగాహనుమాన్ పేట బైపాస్ నుంచి ఈదులగూడ బైపాస్ వరకు రోడ్డు మధ్యలో 17 విగ్రహాలు ఉన్నాయని, ఆయా సంఘాల ప్రతినిధులు స్వతహాగా ఈ నెల 15 వరకు తొలగించాలని ఆదేశించారు. లేనిపక్షంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అన్ని విగ్రహాలను ఒకే చోట ఏర్పాటుచేస్తామన్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో




భాగంగా పరిహారం తీసుకున్న వారు నిర్మాణపనులకు సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణంలోని టాకా రోడ్డు, చర్చి రోడ్డు, ప్రైవేట్ ఆసుపత్రుల రోడ్డు విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. నిబంధన ప్రకారం షాపు యజమానులు పార్కింగ్ స్థలం వదిలి నిర్మించుకోవాలన్నారు. మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. రాత్రి 10 గంటల వరకు షాపులు, హోటల్ మూసివేయాలని హైవేవెంట హోటల్ లు రాత్రి 12గంటలవరకు మూసివేయాలని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రుల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు జరిమానా, సైలెన్సర్ తీసి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డి ఈ వెంకన్న, టిపిఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గంలో పయనించవద్దు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

దేశ భవితకు మార్గ నిర్దేశకులుగా పనిచేసే యువత చెడు మార్గంలో వెళ్లకుండా దూరంగా ఉండాలని మిర్యాలగూడ షీటీం ఏఎస్ఐ తబిత అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో గల డౌహిల్ హైస్కూల్ లో జిల్లా పోలీస్అధికారి ఆదేశాల మేరకు సిఐ కరుణాకర్, ఎస్ఐ. వెంకటేశ్వర్లు సూచనలతో షీ టీం కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు,యువతులు, చిన్నారుల నుండి వృద్ధుల వరకు సమాజం లోఆకతాయిలతోఎదుర్కొంటున్న పలు సమస్యలు షీటీం తో వాటి పరిష్కారంతో పాటు సైబర్ నేరాలు, వాట్సప్ లాంటి అనవసర సామాజిక మాధ్యమాల ద్వారా యువత చెడు మార్గంలో పైనుంచి జీవితాలను చిన్నా భిన్నం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా, అంతర్జాల బెట్టింగులు, అనవసరమైన విలాసాలకు అలవాటు పడి ఈజీ మని వైపు ఆలోచించకుండా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కాల్ వినియోగం మహిళలను యువతులను వేధించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి షీ టీం ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డౌహిల్ హైస్కూల్ కరస్పాండెంట్ పోల గాని సాయిశ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ బాబు, హెడ్ కానిస్టేబుల్ మాన్ సింగ్, సిబ్బంది రవీందర్ తదితరులున్నారు



# మిర్యాలగూడ వార్త

## ముదిరెడ్డి సేవలు అభినందనీయం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 01ప్రభాతవార్త**

మండలంలోని, ఇందుగుల ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీపీఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సహకారం తో, ముదిరెడ్డి లింగా రెడ్డి జ్ఞాపకర్థం, వారి కుటుంబ సభ్యుల సహకారం తో, రెండు అదనపు తరగతుల నిర్మాణం పూర్తి కాగా,బుధవారం మండల విద్యాధికారి, సీ ఎచ్ వెంకటమ్మ చేతుల మీదుగా, ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధి కి సహకరిస్తున్న,ముదిరెడ్డి కుటుంబ సభ్యులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో,వారి కుటుంబ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు ఆదిలా భేగం,పద్మ, విద్యాసాగర్ రెడ్డి, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులున్నారు

## ఆర్థిక సాయం అందచేత

**మాడుగులపల్లి, ఏప్రిల్ 01ప్రభాతవార్త**



ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయల పాలై, హైదరాబాద్ లో నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన గజలా పురం గ్రామానికి చెందిన,చిట్టీ గొర్ల శివ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేసిన సర్పంచ్ రోజా, ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్యనారాయణ.వారి వెంట వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరు లున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 01ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా వరి కోతలు మొదలు కాగా,మండల కేంద్రం లోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యాన్ని తరలించి, మూడు,నాలుగు రోజులు అవుతుందని, ధాన్యం తేమ శాతం తో, సిద్ధంగా ఉన్నప్పటికీ,కాంటాలు ప్రారంభం కాక పోవడం,గాలి, దుమారం, వర్షాలు పడే అవకాశం ఉన్నందున, త్వరగా కాంటాలు ప్రారంభించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులకు కోరిన, బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,వారి వెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, లింగస్వామి, కృష్ణ రెడ్డి తదితరులున్నారు.

# నియోజకవర్గం సాధించేంత వరకు ఉద్యమం

### ప్రతిన బూనిన సకల జనులు

**నేరేడుచర్ల ఏప్రిల్ I ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన లో నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రతిన బూనారు, బుధవారం నేడేడుచర్ల లోనివిశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో నేరేడుచర్ల నియోజక వర్గ సాధన కోసం సకల జనుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమా వేశంలో వివిధపార్టీల, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ నేరేడు చర్ల నియోజకవర్గం ఏర్పాటు అయేంతవరకు మడమ తిప్పని పోరా టం చేద్దామని అందుకు నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు పెన్ పహాడ్ లోని అన్ని గ్రామాల్లోని యువకులను సమీకరించి ఉద్యమం చేపట్టాలని, నియోజక వర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని జాతీయ రహదారి ఉండటం మూసి నది , కష్టా నది పరివాహక ప్రాంతం కావడం జాన్ పహాడ్ లాంటి చారిత్రక దర్గా , విద్యాసంస్థలు ఉండడం త్వరలో రైల్వే లైనుఏర్పడే అవకాశం ఉన్నదని ఇప్పటికే జాన్ పహాడ్ కు గూడ్స్ రైలు సౌకర్యం ఉన్నదని, నియోజకవర్గంగా ఏర్పడితే మహంకాళి గూడెంపై హై లెవెల్ బ్రిడ్జి పొందవచ్చని, పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పడుతుందని అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఐటిఐ కాలేజీలు, లాంటివి నియోజకవర్గానికి వచ్చే అవకాశం ఉన్నదని నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా రావడం ద్వారా అన్ని గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు బస్సు సౌకర్యం కల్పించడం



కాకపోతే మరో 30 సంవత్సరాల వరకు అయ్యే అవకాశం ఉండదని అందువల్ల ఈ ప్రాంత ప్రజలు పాలకులను ఒప్పించి అధికారులను ఒప్పించి నియోజకవర్గ సాధించేందుకు కృషి చేయాలని అందుకు స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అండదండలు కావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు కూడా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని నియోజకవర్గం కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశానికి సామాజిక కార్యకర్త ధూళిపాళ ధనుంజయ నాయుడు అధ్యక్షత వహించగా మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, సరికొప్పుల నాగేశ్వరరావు ఎస్.కె ఖలీల్ రాపోలు నవీన్ ఆకారపు వెంకటేశ్వర్లు, కొదమగుండ్ల నగేష్ బాల వెంక టేశ్వర్లు నరి నాయక్ బొడ్డుపల్లి సుందరయ్య వాస పల్లయ్య ఎస్.కె ఇబ్రహీం పెరుమాళ్ళ సతీష్ ఇంజమూరి వెంకటయ్య జింకల భాస్కర్ రాజేష్ రెడ్డి కొణతం నాగిరెడ్డి యడవల్లి అరుణ్ కుమార్ కత్తి శ్రీనివాసరెడ్డి రావుల సత్యం ముల్లా జానయ్య తక్కెళ్ళ నాగార్జున కొమ్రరాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏ లక్ష్మి నక్క రమాదేవి అంబటి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై సిపిఐ మరో ఉద్యమ పోరే ఇంటి బాట

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి సిపిఐ పార్టీ అనుబంధ సంఘాలు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కరాలకు పోరుబాటతో పరిష్కారం కొరకు ఉద్యమం చేయ నున్నట్లు జాతీయ మహిళా సమా ఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లో ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ప్రజా పోరాటాల ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి పరిష్కరించడానికి కృషి చేస్తా మన్నారు.ప్రతి గడపకు సిపిఐ ఆశయాలను సిద్ధాంతాలను తీసుకెళ్లి ప్రజల గొంతుకగా మార తామన్నారు.ప్రజా ఉద్యమ సీపీఐ పార్టీకి ప్రజలు చేయూతనిచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కొప్పోజు సూర్యనా రాయణ,కంబాల శ్రీనివా స్,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వ ర్లు,కందుల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, జడ శ్రీనివాస్, యల్లావు ల రమేష్, జడ వెంకన్న, పొనుగు పాటి వాసుదేవరావు, ఉప్పతల కోటమ్మ, ఇందిరాల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన వీరయ్య, యల్లావుల ఉమా,గుంజ సీతారాములు, శ్యాం సన్, యల్లావుల శివ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**



ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని సిఐటియు అను బంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమ య్య గౌడ్ అన్నారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో అయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్టుబడి, పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా బ్లాక్ డే పాటిస్తున్నామని తెలిపారు. కార్మిక సంక్షేమ చట్టాలను పునరుద్ధరించ డంతో పాటు, నిర్మాణ రంగ కార్మి కులకు పని భద్రత కల్పించాలని, వెల్ఫేర్ బోర్డు స్కీములను పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. రాష్ట్రం లో సుమారు 13 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు సభ్యత్వాల రిన్యువల్ కోల్పోయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ నిధులు విడుదల చేయాలని, సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు, ప్రైవేట్ ఇన్సూరె న్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతు లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్య లు పరిష్కారం కాకపోతే పోరాటా లకు సిద్ధంగా ఉండాలని కార్మికుల కు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మం లో జిల్లా కమిటీ సభ్యులు ధనావత్ నెహ్రూ, టౌన్ గౌరవ అధ్య క్షులు తమ్మిశెట్టి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నకరేకంటి అంజయ్య, కోశాధికారి కంచుపాటి రాంబాబు, ఉపాధ్యక్షు లు పల్లపు రామకృష్ణ, ఉపతల నరేష్, వేముల నాగమ్మ, పెరితోటి శ్రీనివాస్, రాములు, సల్మా న్, పద్మ, వెంకటమ్మ, రాములమ్మ, తదితరు లు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్స్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త :**

దేశంలో కార్మికులకు హాని కలిగించే విధంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ చట్టాల వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఎఐ టి యు సి కమిటీ పిలుపు మేరకు హుజూర్ నగర్ లో ఏ ఐ టి యు సి కార్మిక విభాగం ఆధ్వర్యం లో కార్మికులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని బ్లాక్ డే నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షు డు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త లేబర్ కోడ్స్ తో యావత్ కార్మిక లోకానికి పూర్తి స్థాయిలో నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలు పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాలను సాధించుకున్నా మోడీ ప్రభుత్వం వాటిని రద్దుచేసి కార్పొరేట్ శక్తుల కు ఫ్యాక్టరీ యజమాన్యానికి కాంట్రాక్టర్లకు అనుకూలమైనటు వంటి చట్టాలు అమలు చేస్తున్నా రని విమర్శించారు. సోషల్ సెక్యూరిటీ పేరు పెట్టి కార్మిక వర్గము హోటల్ కొట్టే విధానాల అమలు చేస్తు న్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, రైతు సంఘం నాయకు లు కంబాల శ్రీనివాస్ ఏఐ టీయూసీ జిల్లా నాయకులు ఇందిరాల వెంక టేశ్వర్లు సిపిఐ పార్టీ మండల కార్య దర్శి కడియాల అప్ప య్య భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు జట్టి ప్రసాద్, ఎల్లావుల శివ, వీరయ్య భవన నిర్మాణ కార్మి క నాయకులు ముడుసు పాపా రావు, బి యేసుపాదం తోట ప్రభా కర్, కే బిక్షం, ఎల్ అనిల్ తదితరు లు పాల్గొన్నారు







# లక్ష్యాన్ని మించిన వ్యవసాయ మార్కెట్ ఆదాయం

### నేరేడుచర్ల మార్కెట్ ఆదాయం2.52 కోట్లు

**నేరేడుచర్ల ఏప్రిల్ I ప్రభాతవార్త** నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం గత సంవత్సరం కన్నా లక్ష్యాన్ని మించి సమకూరినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి టి సన్నీ బుధవారం తెలిపారు, మార్కెట్ కమిటీ లక్ష్యం 200 లక్షలు, పాత బకాయిలు 1.29 లక్షలు మొత్తం 201.29 ఆదాయం లక్ష్యం కాగా మిల్లర్ల ద్వారా 178.73 లక్షలు, చెక్ పోస్ట్ ద్వారా 70.19 లక్షలు, ప్రభుత్వ సంస్థల ద్వారా 3.75 లక్షలు మొత్తం 252.67 లక్షల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు, లక్ష్యం కన్నా 51.38 లక్షల ఆదాయం అధికంగా సమకూరినట్లు పేర్కొన్నారు

# శివాజీ నగర్‌లో ఉచిత డయాబెటిస్ శిబిరం

**నేరేడుచర్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త**




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ వార్డు శివాజీ నగర్ లో బుధవారంఉచిత డయాబెటిస్ శిబిరాన్ని నిర్వహించారు, ఈ శిబిరంలో సుమారు 45 మందికి పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ లుబట్టు మధు చల్లా ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు శావయ్య మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ ఇంజమూరి నాగేశ్వరరావు నాగేష్ సైదులు నందిపాటి శ్రీనివాస్ మంద రాములు ఉపేందర్ పాల్గొన్నారు

# నేడు వార్డు సభలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్య క్రమంలో భాగంగా ఈనెల 2 ఉదయం 10 గంటలకు ఆయా వార్డు సభలు జరిగే ప్రాంతాల వివరాలను నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ చెన్నబోయిన నాగరాజు లు బుధవారం తెలిపారు, మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 15 వార్డులకు గాను మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 2,3,6,9,10,11 వార్డులకు సభలు నిర్వహిస్తుండగా రామాపురం మరియానంద స్కూల్ ఆవరణలో 1,7,8 వార్డులకు, వెంకట్రామా థియేటర్ ప్రాంతంలో 4,12,13 వార్డులకు అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5,14,15 వార్డులకు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆయా వార్డు పరిధిలోని ప్రజలు వార్డు సభలకు హాజరు కావాలని కోరారు

# ఘనంగా గణపతి హోమములు, అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 1 ప్రభాత వార్త**

స్థానిక అరకల గణపతి ఆలయములో శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో సువర్ణాకాలనీలో గల శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయములో బుధవారం సంధర్భముగా శ్రీగణపతిస్వామివారికి హోమములు, అర్చనలు, అభిషేకములు, మంగళహారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, విశేష ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో వెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాక్రిష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, భానుకిరణ్‌శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బ్లాక్ డే గా పాటించిన కార్మికులు

**రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

బీ జే పీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను యాజమాన్యాల ముందు బానిసలుగా చేస్తాయని,శ్రమ దోపిడీకి గురిచేస్తాయని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ ఆరోపించారు. ఏప్రిల్ ఒకటి నుండి 4 లేబర్ కోడ్ లను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ,సెంట్రల్ ట్రేడ్ యూనియన్ లు ఇచ్చిన పిలుపు మేరకు రాజా పేట మండల కేంద్రంలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బ్లాక్ డే గా పాటించి నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్,శ్రీశైలం లు మాట్లాడుతూ,బీ జే పీ మోడీ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంస్థలకు కార్మికుల రక్త మాంసాలను దోచిపెట్టడానికి,కార్మిక చట్టాలను, హక్కులను,స్వేచ్ఛను హరించివేయడానికి పూనుకున్నదని,నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసి బీ జే పీ కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దయ్యాల సిద్ధులు, బుగ్గ నరసింహులు, జూకంటి చంద్రయ్య, ఎర్ర గోకుల రంజిత్,




ఎమ్మ బాలరాజు, బుగ్గ కొమురయ్య, బచ్చలి నరసింహులు, ఎమ్మ బీరప్ప, కోయ బాబు, పుప్పాల మల్లయ్య,బైకని బిక్షపతి, బండి సిద్ధులు, మేక ఉపేందర్, గవ్వల బాలయ్య, కాలే నరసింహులు, బండి స్వామి, దయ్యాల రవి, కోయ కృష్ణ, పెద్దోళ్ల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల జెండాలు చేత పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాజాపేట లో ప్రధాన వీధులలో ప్రదర్శన నిర్వహించారు

# ప్రాణ రక్షకులు ఆపదలో ఆదుకునే 108 ప్రాణ యోధులు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 01 ప్రభాతవార్త**

నేడు 108 ఈఎంటి జాతీయ దినోత్సవం ప్రాణ భద్రత కోసం పోరాడే 108 టెక్నీషియన్ల గోల్డెన్ అవర్ లో ప్రాణాలు పోస్తున్న 108 సిబ్బంది అత్యవసర సమయాల్లో ధైర్య సాహసాలు. అత్యవసర వైద్య సేవలో అంకిత భావంతో సేవలందిస్తున్న 108 అంబులెన్స్ లోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల సేవలను గుర్తిం చేందుకు జీవీకే ఈఎంఆర్ఐ 108 సంస్థ ఏప్రిల్ 2న ఈఎంటి దినోత్సవం నిర్వహించనుంది. రోడ్డు ప్రమాదాలలో గుండె నొప్పి, శ్వాస సంబంధ వ్యాధులు, ఆత్మహత్యాయత్నం పాముకాటు ,పేలుడు ప్రమాదాలు ,కరెంటు షాక్ రైలు ప్రమాదాలు కొట్లాటలు కడుపునొప్పి , విరేచనాలు, వడదెబ్బ, నవజాత శిశువులకు సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటున్నాయి. చిన్న ,పెద్ద పేద ,ధనిక అనే తేడా లేకుండా ప్రతిరోజు ఎక్కడో అక్కడ 108 సేవలు ప్రజలకు అందడంలో ఎంతో కీలకపాత్ర వహిస్తు న్నాయి అందులో భాగంగానే ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఈఎంటి జాతీయ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక కథనం 108 అంబులెన్స్ సేవలు ప్రారంభం అయినప్పటి నుంచి లక్షలాది ప్రాణాలు కాపాడడంలో ఈఎంటిలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. అంబులెన్స్ లోనే మార్గమధ్యంలో ప్రయాణించే టప్పుడు ఎంతో మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవం చేయడం వాళ్ళ యొక్క ప్రాణాలను కాపాడి ఒక పునర్జన్మను ఇవ్వడం లాంటిది అటువంటి 108 సేవలు 2005 వ సంవత్సరం నుండి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టబడిన మానస పుత్రికగా చెప్పబడుతున్న 108 సేవలు



అభినందించబడినవి అప్పటినుండి ప్రజలకు పగలు రాత్రి అనకుండా సంవత్సరం ఏడాది పాటు ఎప్పుడూ మేమున్నామంటూ కీలక సేవలను అందిస్తున్నాయి 2020 కరోనా సమయంలో కుటుంబ పెద్ద దిక్కు కూడా దగ్గరకు వెళ్ళలేని పరిస్థితిలో ఉన్న క్రమంలో కూడా 108 సిబ్బంది వాళ్ల యొక్క కుటుంబ పెద్ద కు అన్నీ ఉన్నాము అనే ఆత్మవిశ్వాసం కల్పించి అందించిన సేవలు విశ్వసనీయం యాదాద్రి జిల్లాలో 12 అంబులెన్సులు ఒక నియోనేటల్ అంబులెన్స్ ఉన్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి నుండి ఇప్పటివరకు ఈ అంబులెన్సులు ట్రామా కేసులు 2532, గర్భిణి కేసులు1456, అన్ కాన్షియస్ కేసులు 863, కడుపునొప్పి కేసులు 1667, బ్రీతింగ్ ప్రాబ్లం కేసులు 1132, ట్రామా నాన్ వెకిలర్ కేసులు1204, పాయిజన్ కేసులు 641, కార్డియా కేసులు 1072, ఫిట్స్ కేసులు 554, సూసైడ్ అటెంప్ట్ కేసులు353, స్ట్రోక్ కేసులు 281, ఎనిమల్ ఎటాక్ కేసులు 404, బర్న్స్ కేసులు 54 , సాధారణ మెడికల్ కేసులు 2709 మొత్తం కేసులు 14922 చేయడం జరిగింది ప్రోగ్రామ్ మేనేజర్ సలీం..... ఈఎంటి సేవలు వేల కట్టలేనివి ఉత్తమ సే వ108 అత్యవసర సేవలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అందించే ప్రథమ చికిత్స ఒక కుటుంబ పెద్దదిక్కు యొక్క ప్రాణ రక్షణకు కీలకపాత్ర పోషిస్తారు ఈఎంఈ మహేశ్ కుమార్....... ప్రాణాలను కూడా లెక్క చేయము 108లో అత్యవసర సేవలు అందించి ఈఎంటిలో చేసే పని చాలా రిస్క్ తో కూడుకున్నది ఎప్పుడు ఏ సమయమైనా ప్రజలకు సేవలు అందించడమే మా అంకితం ఎండాకాలంలో వడదెబ్బ కారణంగా వచ్చే ఎమర్జెన్సీ లను ప్రథమ చికిత్స అందించడానికి ఓఆర్ఎస్ లో అందుబాటులో ఉంటున్నాయి ఈఎంటి లది సేవలు అందించడంలో కీలకపాత్ర ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ . సేవర్తి విశ్వం ...... ప్రమాదంలో ఉన్న వాళ్లను కాపాడడమే మా లక్ష్యం అత్యవసర 108 సేవలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాను ప్రమాదంలో ఉన్న వారిని కాపాడడంలో ఉన్న ఆనందం మించింది ఇంకా ఎక్కడ దొరకదు ఉత్తమమైన ప్రథమ చికిత్స అందిస్తూ పోవడమే మా లక్ష్యం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బత్తిని రవికుమార్ ....... కరోనాకాలంలో అందించిన సేవలు మర్చిపోలేనిది నేను గత ఐదు సంవత్సరాలుగా కరోనాకాలంలో ప్రజలకు సేవలు అందించడం పై ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపిక కరోనా లాంటి ఇంకా ఎన్ని పరిస్థితులు వచ్చినా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు




# అయ్యప్ప స్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

**మోటకొండూర్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షులు భాస్కరుని రఘునాథరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి ప్రత్యేకపూ జలు,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా భాస్కరుని రఘునాథరాజు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు వంగాల చంద్రమోళి గౌడ్, బచ్చ శ్రీశైలం, కనపర్తి నాగేశ్వరరావు, సిరబోయిన వెంకట్ మల్లేష్ యాదవ్, వంగపల్లి మహేందర్, నందాల మహేష్ , పోతుగంటి సందీప్, తండ వివేక్, బీరకాయల గణేష్, రెడ్డి సంఘం అధ్యక్షులు అనంతల తిరుమలరెడ్డి, చందపల్లి శ్రీనివాస్ చారి, దయ్యాల అంజయ్య, రేగు అశోక్, అయ్యప్ప సేవ సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజాపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్వీపర్ కేశపురం బుచ్చి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి పౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 20,800 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నవనీత నరసింహులు, మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 01, (ప్రభాతవార్త):** యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు ఈ



సందర్భంగా ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండమడుగు రమేష్ మాట్లాడుతూ ఈ పథకంలో పని చేస్తున్న మాకు ఇంతవరకు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేతనాలు తదితర అంశాలను అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉద్యోగులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తించేలా చేస్తామని గత ప్రభుత్వం చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు వచ్చిన కొద్ది రోజుల్లోనే బీర్ల ఐలయ్య తన మాటను నిలబెట్టుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఘనతను చాటుకున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పొడిచాల నాగరాజు కోశాధికారి రామచంద్రయ్య కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# కేశవరావు బలి రామ్ హెడ్గేవర్‌కు నివాళులర్పించిన బిజెపి నాయకులు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 01 (ప్రభాతవార్త ):** హిందూ సమైక్యత కోసం ఆర్ఎస్ఎస్ ను స్థాపించి హిందూ సమాజాన్ని ఏకం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగిన డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్ కు జయంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాగపూర్ లో



1889 ఏప్రిల్ 1వ తేదీన ఉగాది రోజు జన్మించిన హెడ్గెవార్ కుటుంబం తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కందకుర్తి గ్రామంలో జన్మించిన కారణంగా ఆయన మన తెలంగాణ మహానేతగా పేరు పొందాలని ఆయన అన్నారు. ఆయన తెలంగాణ వ్యక్తి కావడం మన తెలంగాణ ప్రజలకు గర్వకారణం అని ఆయన గుర్తు చేశారు. విజయదశమి రోజున... 1925లో విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ ను స్థాపించిన హెడ్గెవార్ అకుంఠిత త్యాగభావకుడని, సమర్థవంతమైన నాయకుడని ఆయన అన్నారు. హిందూ సమాజాన్ని మేలుకొలిపి జాతీయవాద సిద్ధాంతాలను ఉద్బోదించిన ఆయన స్ఫూర్తితో ముందుకు సాగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అవుతుందని ఆయన అన్నారు.

# రైతులు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలి

**తుర్కపల్లి ఏప్రిల్ 01 ప్రభాత వార్త** రైతులు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలని సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ అన్నారు.



బుధవారం తురకపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత దాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు .గ్రామంలో 336 పశువులకు టీకాలను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్స్ రాఘవేంద్ర శ్యాంశర్దీన్ గోపాలమిత్రలు వీరు, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నూతనకల్.. ఏప్రిల్ 01 ప్రభాతవార్త..**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి లు అన్నారు.బుధవారం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలలో ఉన్న చెత్తాచెదార పదార్థాలను చెత్త కుండీలలో వేసి చెత్త ట్రాక్టరు వచ్చిన సమయంలో సిబ్బందికి సహకరించినట్లయితే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఎవరు ఎలాంటి రోగాల బారిన పడరని పేర్కొన్నారు.ఇదివరకు గ్రామంలో చెత్త సైకిళ్ల తో చెత్త తీసే వారిని అలా ఎక్కువ మంది కార్మికులు ఎక్కువ సేవ



పని చేయవలసి వస్తుందని,ట్రాక్టర్ ద్వారానే చెత్తను తొందరగా తొలగించే ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారోబార్ శంబయ్య,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న కంప చెట్లను తొలగించిన సర్పంచ్

**నూతనకల్... ఏప్రిల్01 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బక్క హేమ్ల తండా గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లు, మట్టి గుట్టలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ బుధవారం తక్షణ చర్యలు తీసుకుని, రహదారి పక్కన ఉన్న కంప చెట్లు మరియు మట్టిని తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. తన సొంత ఖర్చులతో జెసిపి.గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పనులు వేగవంతంగా పూర్తి చేయించి, రహదారిని శుభ్రపరిచారు. దీంతో వాహనదారులు సౌకర్యంగా ప్రయాణించగ



లుగుతున్నారు. స్థానిక ప్రజలు సర్పంచ్ తీసుకున్న ఈ చర్యలను ప్రశంసిస్తూ, సమస్యను త్వరగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేనావాత్ సురేందర్ నాయక్ వార్డ్ నెంబర్ బద్రి మూడు రవీందర్ రామ్మూర్తి చందు బాల్ సింగ్ మోహన్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల జయంతి ఉత్సవాలకు అందరూ సహకరించాలి

**సూర్యాపేట, ఏప్రిల్01, ప్రభాతవార్త:**

నెలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల పై బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మహనీయుల చరిత్ర అందరికీ తెలిసేలా విద్యా సంస్థల్లో వ్యాచరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రణాళిక బద్ధంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం జరుగు ప్రదేశంలో మంచినీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజం అంటే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటేనని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను, ప్రజలను కార్యక్రమానికి ఆహ్వానించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించేందుకు నేడు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కొరకు ఎస్సి సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి సమగ్రంగా అందరూ కలిసి ముందుకు వెళ్తే భవిష్యత్లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అమ్మ ఆదర్శ, గురుకుల



పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మతుల కొరకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడం జరిగిందని మరియు అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిగిలిన సమస్యలపై నివేదిక అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. తుంగతుర్తి లో 5 లక్షలతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ కోసం ప్రత్యేక కేటగిరి కింద నిధులు మంజూరు చేస్తామని, ఏప్రిల్ 14 వరకు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. అట్రాసిటీ కేసులను పరిష్కరిస్తామని, ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. .కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, నరసింహారావు నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఈద ప్రవీణ్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, పడిదల సైదులు, ఇందు శ్రీ అనిల్ ములకలపల్లి రాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, దున్న శ్యామ్, వల్లపట్ల దయానంద్, కోట గోపి, బొజ్జ సైదులు, చింత బాబుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ

**సూర్యాపేట, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ లభిస్తుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు సముదాయంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా తో కలిసి మార్చి 30న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ను అమలుపరిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35వేల మంది న్యాయవాదులలో 100 మంది వివిధ రకాల కక్షలు కార్పన్యాలు వివాదాల ద్వారా భౌతికదారులకు పాల్పడడం, చంపబడినట్లు పేర్కొన్నారు. కక్షి దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే న్యాయవాదులపై కేసులు పెట్టడం భౌతిక దాడులకు పాల్పడి అంతమొందించడం సమంజసం కాదని పేర్కొన్నారు. న్యాయవాదులకు ఏ ఒక్కరితో వ్యక్తిగత కక్షలు విభేదాలు ఉండవని ఈ విషయాన్ని కక్షి దారులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క న్యాయవాది కుటుంబాల రక్షణ కోసం చట్టం చేసిన అందరం ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి షఫీ ఉల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలు ప్రశాంత జీవనం కొనసాగించే వెసులుబాటు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల పరిరక్షణ కోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, వసంత సత్యనారాయణ పిల్లయ్ యాదవ్, కోణం రఘురామయ్య, నరసయ్య, ఫరుద్దీన్ అహ్మద్, సీనేపల్లి సోమేశ్వర్, నరేష్ పిళ్ళేయ్, మోదుగు నాగిరెడ్డి,దోరేపల్లి రమేష్, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, వాంకుడోత్ రవి, పసల బాలరాజు, సరిత, పల్లా పరమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

## రాత్రివేళ దాబాలలో దొంగల హల్చల్

**.చివ్వెంల,ఏప్రిల్ 1 ప్రభాత వార్త :**

అర్ధరాత్రి వేళలో రోడ్డు వెంట ఉన్న హోటల్,దాబా లలో దొంగతనాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి.అర్ధరాత్రి సూర్యాపేటఖమ్మం జాతీయ రహదారి పక్కన, అక్కలదేవిగూడెం సమీపంలోని రామన్న ధాబాలో రాత్రి సుమారు 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి సన్నటి సువ్వ సహాయంతో కౌంటర్‌ను తెరిచినట్లు సిసి కెమెరా ఫుటేజీలో రికార్డయింది. బుధవారం తెల్లవారుజామున ధాబా యజమాని నిద్రలేచి చూసేసరికి కౌంటర్ తెరిచి ఉండటం గమనించి, సిసి కెమెరాను పరిశీలించగా దొంగతనం జరిగిన విషయం బయటపడింది. కౌంటర్లో ఉన్న రూ.16వేల క్యాష్,విలువైన సిగరెట్ లు, 20 వేల విలువగల వస్తువులు ఎత్తుకెళ్లాడు. దాబా యజమాని చివ్వెంల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యాపారాల్లో రాత్రి వేళ భద్రతపై ఈ ఘటన మళ్లీ ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా ఎస్పి నరసింహ

**సూర్యాపేట , ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**



విధి నిర్వహణలోనే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి సూర్యాపేట పోలీసులు ముందంజలో ఉంటారని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తల్లాడ చందన్ కుమారుడు హయాన్ చంద్ర ఆటిజం సమస్యతో బాధపడుతుండగా అతనికి వైద్య ఖర్చులకు గాను ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి ఖర్చు చాలా అవుతుందని, కుటుంబానికి ఆర్థిక భారంగా ఉన్నదని సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లాఎస్పీ,నరసింహ ,స్పందించారు. వెంటనే బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి గాను జిల్లా పోలీస్ శాఖ తరపున జర్నలిస్ట్ తల్లాడ చందన్ కు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతులమీదుగా కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాబు హయాన్ చంద్ర త్వరగా కోలుకుని అందరి పిల్లల్లాగా ఆడుకుంటూ ఉండేవిధంగా మారి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ప్రభుత్వం ఆమోదం పట్ల హర్షం

**తుంగతుర్తి. ఏప్రిల్ 1. ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించడం శుభసూచికమని ఐ ఎ ఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి న్యాయవాదులు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ విధంగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ నాయకులు కుమార స్వామి, హరి చరణ్, శ్రీనివాస్, సతీష్, ప్రతాప్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల గడువు ఏప్రిల్ 8 వరకు పొడగింపు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



జిల్లాలో షెడ్యూల్ కులాల ఆర్థికాభివృద్ధికి విస్తృత కార్యాచరణ ప్రణాళికను జిల్లా షెడ్యూల్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం రూపొందించింది. 202526 సంవత్సరానికి గాను మొత్తం 315 యూనిట్లను రూ.566.15 లక్షల వ్యయంతో అమలు చేసి, 315 కుటుంబాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించేందుకు లక్ష్యాన్ని నిర్ణయించారు. జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంచడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, వెనుకబడిన వర్గాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా రుణ సదుపాయంతో అమలు చేసే పథకాల కింద విద్యుత్ ద్విచక్ర వాహనాలు 122 యూనిట్లు, విద్యుత్ మూడు చక్రాల వాహనాలు 58 యూనిట్లు, రెండు పాడి గేదెలు 65 యూనిట్లు కేటాయించారు. రుణ సదుపాయం లేకుండా అమలు చేసే పథకాలలో సౌర శక్తి ఆధారిత పంపు నియంత్రణ పరికరాలు , వ్యవసాయ పరికరాలకు 14 యూనిట్లు, వేతన ఉపాధి శిక్షణా కార్యక్రమాలకు 31 యూనిట్లు, స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలకు 25 యూనిట్లు కేటాయించారు. అర్హతల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదు. రవాణా సంబంధిత పథకాల కోసం 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి శాశ్వత డ్రైవింగ్ అనుమతి పత్రం తప్పనిసరి. వ్యవసాయ ఆధారిత పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. సౌర పంపు పథకానికి కనీసం 2 ఎకరాల భూమి , బోరుబావిలో నీటి వనరు ఉండాలి. శిక్షణా కార్యక్రమాలకు 18 నుండి 35 లేదా 45 సంవత్సరాల మధ్య వయస్సు (పథకం ప్రకారం) ఉండాలి. దళిత బంధు పథకం పొందిన వారు ఈ పథకానికి అర్హులు కారు.

అయితే రాజీవ్ యువ వికాసం పథకంలో ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులకు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ అనుమతి పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం, పాస్‌పోర్టు పరిమాణ ఫోటోలు తదితరాలను సమర్పించాలి. సౌర పరికరాల కోసం బోరుబావిలో నీరు ఉన్నట్లు సంబంధిత గ్రామ కార్యదర్శి ధృవీకరణ అవసరం. విద్యుత్ ద్విచక్ర వాహనాల పథకంలో ఆహార సరఫరా మరియు ప్రయాణ సేవల ద్వారా ఉపాధి పొందే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే పాడి గేదెల పథకానికి కనీసం 10 గుంటల భూమి లేదా గడ్డి కొనుగోలు చేసి పశువులను పోషించే సామర్థ్యం ఉండాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఏప్రిల్ 8, 2026 వరకు సంబంధిత అధికారిక వెబ్‌సైట్లలో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తును ముద్రించుకుని అవసరమైన పత్రాలను జతచేసి గ్రామీణ ప్రాంతాల్లో మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాలి. అనుసూచిత కులాల జీవనోపాధిని మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం, ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రజలందరికి సురక్షిత ఆరోగ్యం కల్పించడమే లక్ష్యం

**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

ప్రజలందరికి ఆరోగ్యం కల్పించడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్ లు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా బుధవారం మున్సిపాలిటీ లోని 9,10,11,19వ వార్డులలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మార్కండేయ గుడి ఆవరణలో మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ను వైస్ చైర్మన్ వినయ్ కుమార్ తో కలిసి చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మా ప్రథమ ప్రాధాన్యం. ఈ హెల్త్ క్యాంప్ ద్వారా ప్రజలందరికీ అవసరమైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యమని, రాబోయే కొద్ది రోజుల్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించి, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కారాలు అందించడం, ప్రతి వార్డులో ఆరోగ్యం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ క్యాంప్ లో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ద్వారా అందరికి ఉచితంగా ఎక్స్ రే తీశారు. బీపీ, షుగర్, కాన్సర్ పరీక్షలు



చేసి అవసరమైన వారికీ మందులు పంపిణి చేశారు. చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరు ఆరోగ్యంగా ఉండాలని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే వైద్యులని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు, చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ యశోద, టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశి క్రిష్ణ, భువనగిరి డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్. సుమన్ కళ్యాణ్, డాక్టర్. జయంత్ కుమార్, ప్రణతి, లక్షి ్మ, పద్మ, సత్యనారాయణ, టీబీ సూపెర్వైసోర్స్ శ్రీనివాస్ రెడ్డి, సైదులు, లాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే టెక్నీషియన్ ఆశాలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవా**

చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఎన్నికల అధికారులు చెన్నూరి రాధా కిషన్ రావు, కానుగుల వెంకటయ్య ల అధ్యక్షతన మాజీ అధ్యక్షుడు బాల్య వెంకటాచలపతి నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య , సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ, లైబ్రరీ సెక్రెటరీగా నర్రి స్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశ గోని శ్రీశైలం, మహిళ ప్రతినిధి నకరికంటి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్



లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ఊడుగు శ్రీనివాస్, ఎలమోని శ్రీనివాస్, న్యాయవాదులు రాపోలు వేణు, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, జెల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, దాచేపల్లి చంద్రబాబు, బొంగు గోపాల్, రిక్కల సుధాకర్ రెడ్డి, కట్టెల లింగస్వామి, అవ్వారు చేతన్, పాల పరమేష్, జంగయ్య, జె శ్రీశైలం, భరత్ కుమార్, అయితేగోని శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకునిగా ఎన్నుకున్నందుకు ఘనంగా సన్మానం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 1 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఇచ్చినందుకు ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి సీనియర్ నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీకి కష్టపడి అహర్నిశలు కార్య కర్తలతో ముం దుకె ళ్లాలని ఇంకా ఎన్నో పదవులు పొ ందాలని ప్రముఖ వ్యాపారవేత్త



ఏనుగు కరుణాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగం సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# అర్వపల్లిలో బడిబాట కార్యక్రమం నిర్వహణ



**అర్వపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):**

అర్వపల్లి జెడ్పిహెచ్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, హై స్కూల్ హెచ్ఎం శ్రీదేవి, పిఎస్ హెచ్ఎం స్వరూపారాణి, ఉపాధ్యాయులు మధుకర్, విమల, శోభారాణి, మల్లేష్, రేణుక, శైలజ, జయసుధ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**మోతె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త.**



..మోతె మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో వేణుమాధవరావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం గ్రామ పరిధిలో ఉన్న చాకలి వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం అందడంతో ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాగులో ఇసుక తవ్వకాలలో పాల్గొంటున్న గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులను గుర్తించి, వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ వెంకన్నను ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు వాగులోకి వాహనాలు వెళ్లకుండా నిరోధించే చర్యలలో భాగంగా ఆర్ఐ కరుణాకరెడ్డి పర్యవేక్షణలో జెసిబిల సహాయంతో కందకాలు తవ్వించినట్లు తెలిపారు. ఇకపై కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో స్పష్టం చేశారు.

# ఆత్మకూర్ ఎం ఎస్ ఐ కి ఘనంగా సన్మానం

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 1 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన లక్షీ ్మనారాయణ కు బుధవారం నాడు పోలీస్ స్టేషన్లో శాలువాతో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్ కోల సత్తయ్య, చిన్నం యాదగిరి, మురారిశెట్టి సందీప్, లోడి ప్రదీప్ గౌడ్ సన్మానంలో పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 01 ప్రభాతవార్త




స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం సి.పి.యం. సి.ఐ.టి.యు.ఆధ్వర్యంలో జరిగిన ధర్నా, నిరసనల కార్యక్రమాలలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేకచట్టాలను లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలని అన్నిరకాల కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక కుటుంబాలకు అన్నివిధాల న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లిఖితపూర్వకమైన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ జానకిరామి రెడ్డికి అందచేసారు. ఈ కార్యక్రమాలలో అన్ని గ్రామాల పరిశ్రమల కార్మికసంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాన్ని అరికట్టిన మహాసిమెంట్ ఫైర్ ఇంజన్

మేళ్ళచెరువు ఏప్రిల్ 01 ప్రభాతవార్త:



మండలములోని వేపులమాధారం గ్రామములో బుధవారం ఆవుల వెంకయ్య వరిగడ్డి వామి అగ్నిప్రమాదానికి గురై కాలిపోతుండగా హుటాహుటీన మహాసిమెంట్ ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను చల్లార్చి అగ్ని ప్రమాదాన్ని అరికట్టాయి. ఈ కార్యక్రమములో మైహోమ్ అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కుతుబ్షాపురంలో బడిబాట

గరిడేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :




మండలంలోని కుతుబ్షా పురం గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆకుల కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండపాటి శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శి నరసరాజు, లావణ్య, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం



**హుజూర్ నగర్ రూరల్,ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ సందర్భంగా గ్రామం లో గ్రామస్థాయి క్రీడలను హుజూర్ నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, సర్పంచ్ యరగాని రాధ నాగరాజు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం లు బుధవారం ప్రారంభించారు . ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా ఐక్యత ,శారీరక ఆరోగ్యం,మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు . అంతేకాకుండా క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు . వాలీ బాల్, కబడ్డీ ఆటలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు .

## అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

**షేక్ యాకుబ్**

**గరిడేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తీవ్ర నష్టం చేకూర్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను, చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం గా 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై గ్రామాల్లో రాజకీయ వేధింపులు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఆటో కార్మికులు, గ్రామీణ హమాలీల సమస్యలపై వెంటనే కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను, సంబంధించిన చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సత్యం, వెంకన్న, సరిత, శ్రీలక్ష్మి, ఉమా లక్ష్మి, అంజమ్మ, పుష్పాంజలి, సైదమ్మ, కోటేశ్వరి, భవాని, వెంకటమ్మ, లక్ష్మీ, నాగమణి, రాంబాయి, సంధ్య, ధనలక్ష్మి, సావిత్రి, సైదమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## అనసూయమ్మ ఆశయాలను సాధించాలి

గరిడేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ పోరాట యోధులు మేదరమెట్ల అనసూయమ్మ ఆశయాలను సాధించాలని సిపిఎం సీనియర్ నాయకులు, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల మృతి చెందిన కమ్యూనిస్టు ఉద్యమ మహిళా నేత మేదరమెట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం భర్త సీతారామయ్య అడుగుజాడల్లో నడుస్తూ తన పోరాటం పటిమను చాటి చెప్పిన వీర వనితగా అనసూయమ్మ నిలిచారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాలలో ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని, మానవతా విలువలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల నాలుగున వెలిదండ గ్రామంలో జరిగే వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మొదట మేదరమెట్ల అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, తుమ్మల సైదయ్య, దోస పాటి బిక్షం, గొల్లపల్లి శ్రీనివాస్, యానాల సోమయ్య, బోయిళ్ళ అర్జున్, దోస పాటి సుధాకర్, యమ గాని వెంకటేశ్వర్లు, నంది పాటి మట్టయ్య, యానాల బిక్షమయ్య, సారెడ్డి సైదిరెడ్డి, మండవ సైదులు, మేదర మెట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బార్ కౌన్సిల్ నామినేషన్ల ఉపసంహరణ

హుజూర్ నగర్ క్రైమ్ ,ఏప్రిల్ 01, ప్రభాతవార్త :

ఈ నెల 9 వ తేదిన హుజూర్ నగర్ న్యాయవాదుల సంఘానికి జరగనున్న ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం బుధవారం సాయంత్రం తో ముగిసినట్లు గా ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు బుధవారం విలేకరులకు తెలిపారు. అధ్యక్ష పదవికి కొంతం శ్రీనివాసరెడ్డి, నారపరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పదవికి కానూరి ప్రదీప్తి, కుక్కడపు సైదులు, జక్కుల వీరయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి ఆర్ వి రమణారెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పదవికి కోలా రమాదేవి, నీలం విజయదుర్గ, గ్రంథాలయ కార్యదర్శి పదవికి ధూళిపాల శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, కోశాధికారి పదవికి గొట్టే ప్రశాంత్, పచ్చిపాల గురుమూర్తి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పదవికి రమావత్ అడవి రాముడు, మహిళా కార్యవర్గ సభ్యురాలు పదవికి షేక్ మొలాబి, పురుష కార్యవర్గ సభ్యుల పదవికి బుడిగ నరేష్, పల్లె అలెగ్జాండర్, జక్కుల నవీన్, పండ్ల నాగరాజు, చిట్టిప్రోలు రమేష్, షేక్ నాగాషా, కందుల శంభిరెడ్డి, కమతం నాగార్జున, దాసరి మోహన్ లు పోటీ చేసే అభ్యర్థులుగా మిగిలారని ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు వివరించారు. కాగా క్రీడలు , సాంస్కృతిక కార్యదర్శి పదవికి, మహిళా కార్యవర్గ సభ్యురాలు పదవికి ఒక్కొక్క అభ్యర్థి మిగిలినందున వారు ఎన్నికైనట్లుగా ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం అధికారికంగా ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.

## ప్రాథమిక విద్యనే భవిష్యత్తుకు పునాది

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

విద్యార్థులకు ప్రాథమిక విద్యనే జీవితంలో స్థిరపడటా నికి పునాది లాంటిదని ప్రిన్సి పాల్ పోసాని వెంకటరమణా రావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐదవ తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలో అడుగుపెడుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఉన్నత విద్యవైపుగాఅడుగు పెడుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలను అందజేశారు వ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నాగమల్లేశ్వరి, ఉమామహే శ్వరి, రమణ, గౌసియా, నాగ లక్ష్మి, శ్రీ విద్య, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే తప్పదు కరెంటోళ్ల సమ్మె




**చింతలపాలెం (ప్రభాతవార్త) ఏప్రిల్ 1 :** విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఖీఖీకరెంటోళ్ల సమ్మెఖీఖీ తప్పదని విద్యుత్ ఆర్టిసన్, అన్ మాన్డ్, పీస్ రేట్ కార్మికులు అన్నారు. బుధవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు పులిచింతల జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు నెరవేర్చకపోతే ఏప్రిల్ 8 నుండి నిరవధికంగా ఖీఖీకరెంటోళ్ల సమ్మెఖీఖీ చేపడతామన్నారు. విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ వెంటనే చేయాలని, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని వెంటనే ఆర్టిసన్లుగా గుర్తించాలని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు బి.పి.పి.11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించి, 2026 పీఆర్సీ వేతన సవరణ వంటి న్యాయవరమైన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, పెద్ద ఎత్తున ఆర్టిసన్, అన్మాన్డ్, పీస్ రేట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలవాలని వారు కోరారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలి

**రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు ఉపయోగించు కోవాలని మండలంలోని సింగారం సర్పంచ్ కొండ ప్రమీల పందరి బుధవారం కోరారు. ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గ్రామం లో హెల్త్ క్యాంప్ నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. హెల్త్ క్యాంప్ లను అందరూ వినియోగించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. అందరికీ వైద్యం, బిపి, షుగర్ క్యాన్సర్, టీబీ రక్త పరీక్షలు చేసి వైద్యులు మందులు అందజేశారు. ఉపసర్పంచ్ కరుణాకర్, డాక్టర్ మోసెస్ రాజ్, భీకు నాయక్, ప్రేమలత , పంచాయతీ కార్యదర్శి రాజమహేందర్ రెడ్డి,ఉషా రాణి, సులోచన గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గళం

### నియోజకవర్గ సమస్యలు, ప్రజా అంశాలపై సుదీర్ఘ ప్రసంగం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గళమెత్తారు. నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఎనిమిదవ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వివిధ రోజుల్లో కలిపి సుమారు 40 నిమిషాల పాటు ప్రసంగించిన ఆయన, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను వివరించారు. సాగునీటి రంగంలో ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్ ద్వారా ఆలేరు నియోజకవర్గానికి నీరు అందించే ప్రణాళికను ప్రస్తావిస్తూ, 15వ కెనాల్‌కు అదనపు అవుట్‌లెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గంధమల్ల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. బస్వాపూర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన బాధితులకు, అలాగే భువనగిరి-రాయగిరి ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్ కోసం భూములు ఇచ్చిన రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించిన అయిలయ్య, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, డయాలసిస్ కేంద్రంలో సౌకర్యాలు పెంచాలని కోరారు.



నిషేధిత భూముల జాబితా నుంచి ఇళ్లు, ఇళ్ల స్థలాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, గిగ్ వర్కర్ల సమస్యలను పట్టించుకోవాలని ఆయన కోరారు. అంగన్వాడీ టీచర్లకు హామీ ఇచ్చిన వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చకుండా కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, అభివృద్ధిని అడ్డుకునే విధంగా సభా సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. అవసరమైతే అలాంటి సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సభాపతిని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను వెంటనే బాగు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పరిశ్రమల అనుమతులు వేగవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేసి పారిశ్రామిక అభివృద్ధికి ఊతమివ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పారిశ్రామిక ప్రోత్సాహక సంఘం సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులైన బొగ్గు, మద్యం వంటి వాటి సరఫరాకు సంబంధించిన సిఫారసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనుసూచిత జాతులు, అనుసూచిత తెగలకు చెందిన పారిశ్రామికవేత్తల సబ్సిడీ దరఖాస్తులను ప్రాధాన్యంగా పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. సమావేశ ప్రారంభంలో పారిశ్రామిక ప్రోత్సాహక పథకాలు, ప్రోత్సాహకాలపై సంబంధిత అధికారులు వివరాలు తెలియజేశారు. అనంతరం అజెండాలోని అంశాలపై చర్చించి అన్ని ప్రతిపాదనలను సంఘం ఆమోదించింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి రవీందర్, కాలుష్య నియంత్రణ విభాగం ఇంజనీర్ వెంకన్న, గనుల శాఖ అధికారి రవి కుమార్, కర్మాగారాల శాఖ అధికారి జంగయ్య, రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చైర్మన్ ఛాంబర్‌లో మద్యం దందా!

సింగిల్ విండో కార్యాలయం 'బార్'గా మారిందా?
రైతులకు మీటింగ్ లేదు..
ఉద్యోగులకు మద్యం పార్టీ!
యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూర్ సింగిల్ విండోలో సంచలన బహిర్గతం
ప్రభుత్వ కార్యాలయంలో మద్యం సిట్టింగ్
అర్ధరాత్రి వరకు ఉద్యోగుల



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రైతు సేవా సహకార సంఘం (సింగిల్ విండో) కార్యాలయంలో జరిగిన మద్యం పార్టీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ అనుబంధ సంస్థలోనే ఉద్యోగులు అర్ధరాత్రి వరకు మద్యం విందు జరుపుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. మంగళవారం రాత్రి విధులు ముగిసిన తర్వాత కార్యాలయం మూసివేయాల్సిన ఉద్యోగులు, చైర్మన్ ఛాంబర్‌ను సిట్టింగ్ రూంగా మార్చుకుని మద్యం పార్టీ నిర్వహించినట్లు సమాచారం. చైర్మన్ టేబుల్‌పైనే మద్యం బాటిళ్లు, మిర్చి బజ్జీలు పేర్చుకుని నలుగురు ఉద్యోగులు అర్ధరాత్రి వరకు విందు చేసుకున్నట్లు తెలిసింది. బయటకు కార్యాలయం మూసి ఉన్నప్పటికీ లోపల లైట్లు వెలిగిస్తూ, ఎవరూ లేరన్న భావన కలిగించేలా వ్యవహరించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనలో మోత్కూర్ సింగిల్ విండో ఉద్యోగులతో పాటు నల్లగొండ గ్రామీణ సహకార బ్యాంక్ మోత్కూర్ బ్రాంచ్ ఉద్యోగి పృధ్వీ, అడ్డగూడూరు సింగిల్ విండో కంప్యూటర్ ఆపరేటర్ శివ కూడా పాల్గొన్నట్లు సమాచారం వెలుగులోకి రావడం మరింత సంచలనంగా మారింది. విధుల్లో ఉన్న బాధ్యతలను పక్కనబెట్టి, ప్రభుత్వ కార్యాలయాన్ని వ్యక్తిగత విందులకు వినియోగించడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే రోజు నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడటం రైతుల్లో అసంతృప్తిని రెట్టింపు చేసింది. సమావేశంపై సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పలువురు రైతులు కార్యాలయానికి వచ్చి గంటల పాటు వేచి ఉండి తిరిగి వెళ్లాల్సి వచ్చినట్లు తెలిసింది. ఒకవైపు రైతులు తమ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం లేక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు కార్యాలయంలో మద్యం విందులు జరగడం పరిస్థితిపై తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తోంది. పాలకవర్గం గడువు ముగియడంతో ప్రస్తుతం సంఘం వ్యవహారాలు అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పర్యవేక్షణ పూర్తిగా సడలిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో కార్యాలయ క్రమశిక్షణ పూర్తిగా దెబ్బతిన్నదని రైతులు పేర్కొంటున్నారు. చైర్మన్ ఛాంబర్ వంటి కీలక గదులను కూడా గౌరవించకుండా వినియోగించడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇంకా, కార్యాలయంలో రైతులకు సంబంధించిన పంట రుణాలు, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి కీలక సేవలు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతులు పలుమార్లు కార్యాలయానికి తిరుగుతున్నా సరైన స్పందన లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. . ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకునే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నట్లు సమాచారం. .ఈ ఘటనపై స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రైతుల కోసం ఏర్పాటు చేసిన సంస్థలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే, ఇక మా సమస్యలు ఎవరూ పట్టించుకుంటారు?" అంటూ ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కార్యాలయాల్లో క్రమశిక్షణను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడేందుకు ఉన్నతాధికారులు తక్షణమే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## టెలికం సేవలను మరింత బలోపేతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



జిల్లాలో టెలికాం సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో టిఫైబర్ నెట్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్ జాల కనెక్టివిటీ కల్పించే అంశంపై ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరును వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు డిజిటల్ సేవలను సులభంగా అందించేందుకు ఈ చర్యలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే విస్తృత బ్యాండు , అంతర్జాల సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టెలికాం మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా విద్య, ఆరోగ్యం, ఈసేవల రంగాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని ఆయన తెలిపారు. నెట్వర్క్ తీగలు, తాగునీటి పైపులు, భూగర్భ విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాలలో త్రవ్వకాలు చేపట్టే సమయంలో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో స్థల యజమానులు, సంస్థలు 'సీబోర్డ్ యాప్' వినియోగంపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు, టీజీఐపీసీ శాఖ ప్రతినిధులు, టిఫైబర్, భారత సంచార్ నిగమ్ లిమిటెడ్, రిలయన్స్ జియో సమాచార సంస్థ, ఎయిర్‌టెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## విధులను నిరక్ష్యం చేస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి

### డిసి హెచ్ ఎస్ కు ఫిర్యాదుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తమ విధులను నిరక్ష్యం చేస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డి సి హెచ్ ఎస్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ప్రసూతి పేషెంట్లను ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయకుండా వారు సొంతంగా నిర్వహిస్తున్నటువంటి ఆసుపత్రికి వచ్చి వైద్యం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన పరికరాలు ఉండవని, ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సూచిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారంతా బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన కుటుంబాల వారే వస్తారని, ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు చెల్లించలేకనే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, అలాంటప్పుడు ఇక్కడే వైద్యం చేసినటువంటి డాక్టర్లు తమ వ్యాపారం కోసం సొంత ఆసుపత్రికి పంపడం సరైన పద్ధతి కాదని, అలాంటి వైద్యులపై చర్యలు తీసుకొని వారిని ఇక్కడి నుండి బదిలీ చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, దాసరి యాదయ్య, దాసరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# నమిలలో యదేచ్ఛగా చెట్ల నరికివేత

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాజాపేట మండలం నమిల గ్రామంలో రెవెన్యూ పరిధిలోని చెట్లను యదేచ్ఛగా నరికి వేశారు. పాఠశాల ఆవరణలో గ్రామ పొలిమేరలో గ్రామంలో అక్కరకు వచ్చే, అక్కరకు రాని చెట్లను నరికివేగా గ్రామస్తుల నుండి వ్యతిరేకత వచ్చింది. ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# పగుళ్లు పట్టిన సీసీ రోడ్డు....

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



సిసి రోడ్డు వేసి నాలుగు నెలలు గడవక ముందే పగుళ్ళు ఏర్పడి నాణ్యతను వెక్కిరిస్తున్నాయి. రాజాపేట మండలం నమిల గ్రామంలో హరిజనవాడలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డును నాలుగు నెలల క్రితం వేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. కాగా పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడడం తో అధికారుల నిర్లక్ష్యం బయట పడింది. ఈ విషయంపై సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# మంత్రి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన కరాటే బాలు

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని రాజ్ భవన్ లోని తన నివాసంలో బుధవారం రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఎస్సి సెల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కరాటే బాలు నీరటి బాల నర్స య్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. రాజపేట కాంగ్రెస్ నాయకులు కరాటే బాలు, మీర్పేట్ ఫోర్త్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంజ మల్లేష్, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పి. భాను ప్రకాష్, ఉపాధ్యక్షులు యం. నందు ప్రమోద్ ఇతర కాంగ్రెస్ నాయకులు కలిసిన వారిలో ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 01** మండలంలోని ఎల్లారెడి గూడెం గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలం రోజులుగా నిష్ఠతో ఆంజనేయ స్వామి దీక్ష చేపట్టినటువంటి మాల ధరలు భక్తి శ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి మాలధారులచేత ఇరుముడిని ధరింపజేశారు. వీరంతా ఇరుముడితో మద్దిమడుగు క్షేత్రానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ఇరుముడులు సమర్పించనున్నట్లు తెలిపారు. మాలధారులు క్షేమంగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని రావాలని గ్రామ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి కోరుకున్నారు. పూజా కార్యక్రమాలలో పాల్గొని అందరికీ అభినందనలు తెలిపారు.



# డి. హెచ్. పి.ఎస్. జిల్లా అధ్యక్షురాలిగా ఇంజ హేమలత ఎన్నిక

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలుగా ఇంజ హేమలత ఎన్నిక అయ్యారు. దళిత హక్కుల పోరాట సమితి భువనగిరి జిల్లా రెండవ మహా సభల మోత్కూరు మండలంలో జరుగగా ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశం లో పలువురు నాయకులు మాట్లాడుతూ, హేమలత సామాజిక న్యాయం కోసం కట్టుబడి పనిచేసే నేత అని పేర్కొన్నారు. దళితుల సమస్యలపై ఆమెకు ఉన్న అవగాహన, పోరాట స్ఫూర్తి సంస్థను మరింత బలపరుస్తుందని తెలిపారు.ఇంజ హేమలత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ కి సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా కఠినంగా పోరాడతానని, భూమి, విద్య, ఉపాధి, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు.

# నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్తంభాల వినియోగం.....

### ఇబ్బంది పడుతున్న విద్యుత్ సిబ్బంది......



**రాజాపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** రాజాపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలోని విద్యుత్ స్తంభాలను ఇష్టం వచ్చినట్లుగా నిబంధనలకు విరుద్ధంగా వినియోగం చేస్తున్నారు. గ్రామ సంబంధించిన మొత్తం ఊరికి చెందిన గవర్నమెంట్ విద్యుత్ స్తంభాలకు ప్రసార మీడియాకు చెందిన వైర్లు పూర్తిగా తొలగించాలని, ప్రతి ఒక్క స్తంభానికి అలంకరించిన విధంగా ఉన్నవన్నారు . దీనివల్ల విద్యుత్ విద్యుత్ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, షార్ట్ సర్క్యూట్ అయి ఉద్యోగులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. విద్యుత్ స్తంభాల ను అడ్డగోలు వినియోగించడం పై అధికారులు స్పందించకపోతే తర్వాత పరిణామాలకు బాధ్యులవుతారని హెచ్చరించారు

# యువత గంజాయికి దూరంగా ఉండాలి. ఎస్సై

**తుర్కపల్లి, ఏప్రిల్ 01 ప్రభాత వార్త** యువత గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయి తాగే వారిపట్ల అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తగ్గియోద్దీన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామ శివారులో అక్రమంగా గంజాయిని కలిగి కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి మాదాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి దగ్గర ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద సుమారు 200 గ్రాముల గంజాయి దొరికిందని, సదర్ నిందితులు అట్టి గంజాయిని కలకత్తా నుండి కొనుగోలు చేసి మాదాపురం కు తరలించి అమ్ముతున్నారని అన్నారు. నిందితులు ఒగ్గు బాబు జూకంటి సత్యం, ఒగ్గు నవీన్ కుమార్ జూకంటి శివకుమార్ దిరావత్ దేవేందర్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, ఫ్యాషన్ మోటార్ సైకిల్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు



# ప్రయోగపూర్వకంగా మట్టి నమూనా సేకరణ

### రైతులకు అవగాహన కల్పించిన ఏఈఓ నరసింహ



**మునుగోడు ఏప్రిల్ 01ప్రభాతవార్త** రైతులకు మట్టి నమూనాలను ఏ విధంగా స్వీకరించాలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాదగోని నరసింహ గౌడ్ ప్రయోగపూర్వకంగా చూపించారు. బుధవారం మండల పరిధిలోని గంగోరి గూడెం గ్రామంలో రైతుల పంట పొలాలల్లో మట్టి నమూనలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోని ఎరువులను వాడాలని అవగాహన కల్పించారు.మట్టి శాంపిల్స్ సేకరించేటప్పుడు రైతులు పాటించవలసిన జాగ్రతలు తెలియ జేశారు. ఎకరాకు నాలుగు చోట్ల మట్టిని సేకరించి అరకిలో మట్టితో శాంపిల్స్ తయారుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపగోని పాపయ్య, వీళ్ళ కిరణ్ రెడ్డి,గోపగోని వెంకటయ్య,జనగాం నర్సింహ,యాస అంజమ్మ,మర్రి శంకరయ్య,మల్లయ్య,యాదమ్మ,స్వామి పాల్గొన్నారు.

# పాటకు పట్టాభిషేకం సందర్భంగా పబ్బోజుకు పురస్కారం

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



త్రివేణి సంగమం కల్చరల్ అకాడమీ అధినేత డాక్టర్ రాజారామన్ హైదరాబాద్ లో పాటకు పట్టాభిషేకం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు డైరెక్టర్ లు ముఖ్య అతిథులు పి. సుశీలమ్మ కూతురు లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజాపేట కు చెందిన గాయని పబ్బోజు శోభారాణి కి మహిళ కళ సేవారత్న పురస్కారం అవార్డు అందించారు .శోభారాణి మాట్లాడుతూ ఈ అవార్డ్స్ అందుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందని,పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు

# గ్రామ సంరక్షకురాలు పెద్దమ్మ తల్లికి పూజలు

రాజాపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ సంరక్షకురాలు పెద్దమ్మ తల్లి కి బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి పంచామృత అభిషేకాలు, మహిళలచే కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ, ఆభరణాల ఏర్పాటు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరగగా, పురోహితుడు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విశేషంగా కొనసాగాయి.